ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd.A-189

# ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 | 28-00 | 86-00 |
| అర్ధ సంవత్సరానికి | రు. 14-00 | 15-00 | 19-00 |
| మూడు నెలలకు | రు. 7-00 | 8-00 | 10-00 |

ఆంధ్రభూమి యాడ్వర్టైజ్‌మెంట్ రేట్లు

| | |
|---|---|
| క్యాబినెట్ [illegible] | 4-00 |
| కంటా[illegible] | 8-00 |
| కంపెనీ [illegible] | 6-00 |
| కంపెనీ అర్ధపుటన్నాసాలు | 4-00 |

110902

సంపుటి 4 : సంచిక 229 * సికింద్రాబాద్ 23-5-1964 శనివారం * 4 పేజీలు : 7 నయా పైసలు

# ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య సామరస్య ఆవశ్యకత

## రాజ్యాంగసంబంధమైన రీతిలో కృషి చేయడానికి ప్రధాని సుముఖత

## ఉభయ దేశాలమధ్య రాకపోకలు సులభతరం చెయ్యాలని సూచన

న్యూఢిల్లీ, మే 22

భారత, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యసాధనకు రాజ్యాంగ సంబంధంగా ఏదో ఒక రకమైన పరిష్కారమార్గం కొరకు యత్నించడానికి తాను అనుకూలుణ్ణేనని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

అయితే, తగిన పరిశీలన లేకుండా, రెండవ పక్షంవారి అభిప్రాయాలు తెలుసుకోకుండా, ఈ పరిష్కార మార్గం స్వరూపం గురించి స్పష్టంగా పేర్కొనడం కష్టసాధ్యమని అన్నారు శ్రీ నెహ్రూ షేక్ అబ్దుల్లాతో తన చర్చలు భారత, పాకిస్తాన్ సంబంధాలవిషయమై విలేకరుల ప్రశ్నలకు ప్రధాని జవాబు చెబుతూ, ఇండియానుండి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ నుండి ఇండియాకు ప్రజలు సులభంగా రాకపోకలు సాగించడానికి అవకాశం ఉండాలని అన్నారు.

షేక్ అబ్దుల్లాతో తన చర్చలగురించి మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య ఒక విడి సమస్య అనే దృక్పథంతో కాక, భారత పాకిస్తాన్‌ల మధ్య సమస్యగా ఆయన పరిగణిస్తున్నారని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు సన్నిహితం కావడం చాలా ముఖ్యమని చెబుతూ అప్పుడు కాశ్మీర్ సమస్య దానంతట అదే కొంతవరకు పరిష్కారం కాగలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రధాని నెహ్రూ గత అక్టోబర్‌లో అస్వస్థతనుండి కోలుకొన్న తర్వాత విలేకరులగోష్ఠి జరపడం ఇదే మొదటి సారి. నేటి సమావేశానికి శ్రీ నెహ్రూతో కూడా ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వచ్చారు. ఆయన విలేకరుల సరసన ఆసీనులైనారు.

శ్రీ నెహ్రూ పత్రికా సమావేశాలు నేటివలె ఇంత కొద్దిసేపు ఇదివరకు ఎన్నడూ జరగలేదు. నేటి సమావేశం 40నిముషాలకు లోపుగానూ ముగ్గియింది.

కాశ్మీర్ సమస్య నుండి సరిహద్దు సమస్యపై చైనాతో చర్చలు జరిగే అవకాశం వరకు అనేక విషయాలపై శ్రీ నెహ్రూ మాట్లాడాడు.

విశ్రాంతి కొరకు వచ్చే నెల ప్రారంభంలో కాలింపాంగ్ వెళ్ళ దలచినట్టు శ్రీ నెహ్రూ చెప్పారు. డెహ్రాడూన్‌లో కొన్ని రోజులు గడపదలచినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ రేపు డెహ్రాడూన్ వెడుతున్నారు. ఈ నెల 26 వ తేదీకి ఇక్కడకు తిరిగి వస్తారు.

### కాశ్మీర్ సమస్య

షేక్ అబ్దుల్లాతో తన చర్చల గురించినప్రశ్నలకుప్రధాని సమాధానంఇస్తూ చర్చల వివరాలలోకి వెళ్ళడం తనకు ఇష్టంలేదని అన్నారు. కాశ్మీర్ సమస్యపై గతవారం బొంబాయి ఎ. ఐ. సి. సి. సమావేశంలో తాను ఒకప్రకటన చేసానని, ప్రస్తుతపరిస్థితిని ఆ ప్రకటన వివరిస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

షేక్ అబ్దుల్లా ఆదివారంనాడు పాకిస్తాన్ పెడుతున్నారు. ఏ విధమైన కట్టుబాట్లు లేకండా చర్చలు జరపడం చాలా మంచిది అన్నారు. ప్రధాని.

కాశ్మీర్ సమస్యను ఒక విడి సమస్య అనే దృక్పథంతో కాక, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సమస్యగా షేక్ అబ్దుల్లా పరిగణిస్తున్నారు. అందువల్ల ఇండియా పాకిస్తాన్‌లు సన్నిహితంగా రావాలనీ అప్పుడు కాశ్మీర్ సమస్య దానంతట అదే కొంత వరకు పరిష్కారం కాగలదని ఆయన అభిప్రాయపడుతున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం దృష్ట్యా, ఇరుదేశాలు రాజ్యాంగ సంబంధంగా సన్నిహితంగా రావడం అవసరమని శ్రీ నెహ్రూపార్లమెంటులో చెప్పిన విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించి ఈ ప్రతిపాదనను వివరించవలసినదిగా కోరారు. తాను ఏ ప్రతిపాదన చేయలేదని అటువంటి పద్ధతిలో యత్నించడం వాంఛనీయమని తాము భావిస్తున్నామని శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు.

తగిన పరిశీలన లేకండా రెండవ పక్షం అభిప్రాయాలేమిటో తెలుసుకోకండా రాజ్యాంగ సంబంధంగా యత్నించడలచిన పరిష్కార మార్గం గురించి స్పష్టంగా చెప్పడం కష్టసాధ్యమని ఆయన అన్నారు.

ప్రశ్న: పాకిస్తాన్ అంగీకరించే పక్షంలో, ఇరుదేశాల మధ్య ఏ విధమైన సంబంధాలు ఏర్పడాలని మీ అభిప్రాయం?

శ్రీ నెహ్రూ: ఈ సంబంధాలు ఎలా ఉండాలనే విషయమై నేను స్పష్టమైన అభిప్రాయం ఏర్పరచుకోలేదు. పాకిస్తాన్ అంగీకారంపై ఈ విషయం ఆధారపడి ఉంటుంది అయితే ఇండియా నుండి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ నుండి ఇండియాకు ప్రజలు సులభంగా రాకపోకలు సాగించడానికి అవకాశం కల్పించడం చాలా ముఖ్యమైన విషయం.

## శరణార్థుల సమస్య పరిష్కారంపట్ల శ్రీ త్యాగి విశ్వాసం

కలకత్తా, మే 22

శాంతిభద్రతల సమస్యను స్వయంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకొనడానికి గాను కేంద్ర పునరావాస పోషకత్వాల మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నేడు ఇక్కడికి వచ్చారు. శరణార్థుల సమస్యను పరిష్కరించగలమని తాము దృఢంగా విశ్వసిస్తున్నట్టు శ్రీ త్యాగి ఇక్కడ విలేకరులతో అన్నారు.

## గిడ్డంగి ప్రమాదంలో మృతుల సంఖ్య 5కు పెరుగుదల

మద్రాస్, మే 22 (పి. టి. ఐ.)

నగరంలోని రాయపురం ప్రాంతాలో గిడ్డంగిలో గత మంగళవారం రాత్రి సంభవించిన పేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డవారిలో మరో ఇద్దరు నేడు తెల్లవారు జామున ఆస్పత్రిలో మృతి చెందారు. ప్రమాదం కారణంగా మరణించిన వారిసంఖ్య 5కు పెరిగింది. పేలుడువల్ల తీవ్రంగాగాయపడ్డ 29 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. ముగ్గురికి చికిత్స చేసి ఆస్పత్రినుండి విడుదల చేసారు. మిగతావారి పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు ఆస్పత్రి అధికారులు వెల్లడించారు.

## దీర్ఘకాలిక సైనిక సహాయంపై చవాన్‌కు అమెరికా హామీ

### తర్వాతజరిగే చర్చలలో వివరాలగురించి నిర్ణయం

వాషింగ్టన్, మే 21

భారతదేశం రక్షణకు రూపొందించిన దీర్ఘకాలిక పథకాలకు సహాయం అందజేయడంపై శ్రీ చవాన్‌కు అమెరికా దాదాపు గట్టిగా హామీఇచ్చినట్టు తెలుస్తున్నది.

కొన్ని వివరాలను పరిశీలించవలసి ఉండగా, మరికొన్నిటిపై ఇరుదేశాల ప్రభుత్వాలు ఇంకా చర్చలు జరపవలసి ఉన్నది

రక్షణవియత్నాము, లావోస్ సమస్యలలో అమెరికా రక్షణ మంత్రి మక్‌నమరా నిమగ్నం కావడంవల్ల చవాన్ చర్చలు పూర్తికావడానికి కొద్దిగా ఆలస్యం అయింది.

అమెరికారక్షణస్థావరాలలో చవాన్ పర్యటన మరో రోజు కు వాయిదా పడింది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆయన రేపే వాషింగ్టన్ నుండి బయలుదేరవలసి ఉన్నది. అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో సమావేశమయే నిమిత్తం ఈ నెల 29వ తేదీన శ్రీచవాన్ తిరిగి ఇక్కడకు రావచ్చు.

అమెరికా అందజేస్తాన్న సహాయం బదులేక ఆరుకోట్ల డాలర్లవరకూ ఉండ

(మిగతా 8 వ పేజీలో)

## సరిహద్దు నిర్ణయంపై అధికారుల సమావేశం వాయిదాపడేసూచన

కలకత్తా, మే 22

సరిహద్దు నిర్ణయంపై తూర్పు పాకిస్తాన్ పశ్చిమబెంగాల్ మధ్య అధికారుల స్థాయిలో యీనెల 27, 28 తేదీలలో జరగవలసిన సమావేశం, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంనుండి ఎటువంటి అందని కారణంవల్ల (సమావేశం) వాయిదా పడవచ్చునని తెలుసోంది.

## 'శక్తికొలది ప్రజలకు సేవచేయడానికి యత్నిస్తాను'

### తోట రామస్వామి ప్రకటన

(ఆంధ్రభూమి విలేఖరి)

కాకినాడ, మే 21

క్యాబినెట్ హోదా గల మంత్రిగా నియమించబడిన శ్రీ తోటరామస్వామి తనను మంత్రిగా ఎన్నుకున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. తమ స్వగ్రామమైన కిర్లంపూడిలో, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు తన శక్తికొలది సేవచేయగలనని హామీ యిచ్చారు.

శ్రీ రామస్వామిని అభినందించటానికి ఆయనను కలుసుకున్న ఆంధ్రభూమి విలేఖరితో మాట్లాడుతూ, పార్టీ ఎజెండాలను, కార్యక్రమాలను శ్రద్ధతో అమలు పరచటం తన విధి అని ఆయన అన్నారు

శ్రీ రామస్వామి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పట్టభద్రులయ్యారు. తూర్పు గోదావరి జిల్లాలోని పత్యాత్మక వ్యవసాయ దారుడు శ్రీ సుబ్బారాయుడు కుమారులు. సముఖ కాంగ్రెస్ వారి. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

## సైనిక సహాయాన్ని తగ్గించరాదని మెక్‌నమరా సూచన

న్యూయార్క్, మే 22 (రాయిటర్)

విదేశాలకు ఇస్తున్న సహాయాన్ని తగ్గిస్తే అమెరికా స్వయంగాసైన్యంపై చేస్తున్న ఖర్చును పెంచవలసి వస్తుందని రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమరా నేషనల్ ఇండస్ట్రియల్ కాన్ఫరెన్స్ బోర్డు సమావేశంలో అన్నారు.

సైనిక సహాయాన్ని తగ్గిస్తే అమెరికా బలం తగ్గుతుందనీ, విదేశాలకు ఇచ్చేసహాయాన్ని తగ్గించిన మేరకు స్వంత ఖర్చును పెంచవలసి వస్తుందని ఆయన అన్నారు.

## తూప్రాన్ సమీపంలో బండి ప్రమాదం: ఇద్దరి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

తూప్రాన్ మే 22

తూప్రాన్ గ్రామానికి వస్తున్న ఒక బండి బోల్తాపడటంవల్ల ఇద్దరు బాలికలు మరణించారు. తూప్రాన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. పి. రాజా శవపంచాయతి జరిపించారు.

## పాథెట్ లావో సైనికస్థావరాలపై అమెరికా గూఢచారి విమానాల విహారం

వాషింగ్టన్ మే 22 (ఎ. ఎఫ్. పి)

లావోస్‌లోని జార్స్ మైదాన ప్రాంతంపై అమెరికన్ విమానాలు విహరిస్తున్నాయని, పాథెట్ లావో సేనల ఉనికికి సంబంధించిన వివరాలను సేకరించి అంతర్జాతీయ పర్యవేక్షణ సిబ్బందికి అందజేస్తున్నామని విదేశాంగ శాఖ ప్రకటించింది.

సమాచార సేకరణకు పెడుతున్న అమెరికన్ జెట్ విమానాలు ఏ రకానికి చెందినవో అధికార వర్గాలవారు చెప్పలేదు.

కమ్యూనిస్టు అనుకూలురైన పాథెట్‌లావో సైనికుల సమీకరణకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడానికి విమానాలను పంపిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించడం ఇదే మొదటి సారి. లావోస్ ప్రభుత్వం విజ్ఞప్తిని పురస్కరించుకుని తాము ఇలా సమాచారాన్ని సేకరించి ఇస్తున్నట్టు విదేశాంగశాఖప్రతినిధి ఒకరు వివరించారు. ప్రస్తుతం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు తగిన సాధన సామగ్రి లేనందున శత్రు సమాచార సేకరణకై అమెరికా విమానాలపై ఆధార పడడం జరుగుతున్నదని కూడా ఆయన తెలియజేసారు.

గూఢ చర్యలు జరుగుతున్న అమెరికన్ విమానాలపై పాథెట్ లావో విమాన విధ్వంసకశతఘ్నులు కాల్పులు జరిపినదీ లేనిదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

### ఫోమాకు అమెరికా మద్దతు

వియన్ సౌవన్న ఫోమా సూచించినట్టు లావోస్ సమస్యపై వియంట్ యెన్‌లో చర్చలు జరగడానికి అమెరికా అనుకూలంగా ఉన్నదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

## మధుపూర్-కథువా మార్గం మరికొన్ని మాసాలలో పూర్తి

న్యూఢిల్లీ, మే 22

దేశంలో మిగతా ప్రాంతాలకు రైళ్ళలో రాకపోకలు సాగించాలన్న కాశ్మీర్ ప్రజల వాంఛ వచ్చే సంవత్సరారంభంలో నెరవేరనున్నది.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలోని కథువానుండి పంజాబ్‌లోని మధుపూర్ వరకు మొదటి బ్రాడ్ గేజ్ రైలు మార్గం నిర్మాణం వచ్చే సంవత్సరారంభంలో పూర్తి అవుతుంది.

రెండుకోట్ల 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రైలుమార్గం పొడవు 5.4 మైళ్ళ మధ్యలో 17 వంతెనలు ఉన్నాయి. కాశ్మీర్‌లో రైల్వే సౌకర్యాల పునరుద్ధరణకు ఉద్దేశించిన కార్యక్రమంలో ఇది ప్రథమ ఘట్టం. వచ్చే మార్చినెలలో ఈమార్గం ప్రయాణికులకు ఉపయోగకరమౌతుందని అనుకుంటున్నారు.

దేశ విభజనకు పూర్వం పిమోల్ కోటనుండి జమ్మూవరకు ఒక రైలు మార్గం ఉండేది. 1947 ఆగస్టు 15 తేదీ తర్వాత ఈ మార్గం వినియోగమైనది శ్రీనగర్ కు 273 మైళ్ళ దూరంలోనూ, జమ్మూకు 69 మైళ్ళ దూరంలోనూ ఉన్న పఠాన్‌కోట వద్దకు రైలుమార్గం ఉన్నప్పటికీ అది ఉపయోగకరం కాదు. 1955-56లో పఠాన్‌కోట నుండి మధుపూర్ వరకు రైలుమార్గాన్ని విస్తరించేసారు.

ఆ తర్వాత మధుపూర్ - కథువా మార్గ నిర్మాణం ప్రారంభమైనది. ఈ మార్గం నిర్మించడంవల్ల జమ్మూకాశ్మీర్ నుండి అల్యూమినియం, తగరం, ఇనుము వంటి ఖనిజాలను ఎగుమతి చేయడానికి కొన్ని శతకులను తిరుమతి చేసుకోవడానికి సౌకర్యం ఏర్పడుతున్నది.

## శ్రీ ఎ.వి. భానోజీరావు యూరప్ పర్యటన

హైదరాబాద్, మే 22

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎ.వి. భానోజీరావు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. రామకృష్ణ నిన్న యూరప్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్ళారు. రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలు నెలకొల్పడానికి విదేశీ సాంకేతిక సహకారం పొందడంపై పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతారు. పనశనగర్‌తో ఒక గాజుఫ్యాక్టరీని కొంస్టెల్స్ అనే హంగరీ సంస్థ సహకారంతో నిర్మిస్తున్నారు. ఈ సహకారఒప్పందంపై బుడాపెస్టులో వారు ఆ సంస్థతో చర్చలు జరుపుతారు.

జర్మనీ, నార్వేలుకూడా పర్యటించి ఇతర పరిశ్రమలకు జరిగే సహకారాన్ని కాలాలపై సంప్రదింపులు జరుపుతారు.

## దలైలామా, టి.టి.కె. చర్చలు

న్యూఢిల్లీ, మే 21

దలైలామా నేడు ఇక్కడ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకొన్నారు. పరస్పర సమస్యలపై సుదీర్ఘ సంభాషణ జరిగింది.

## కేంద్ర మంత్రివర్గం విస్తరణ ప్రసక్తి లేదు

### ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 22

కేంద్ర మంత్రివర్గంలో ప్రస్తుతానికి మార్పులు జరగవని ప్రధాని నెహ్రూ నేడు ఖండితంగా ప్రకటించారు.

కామరాజ్ పథకం ప్రకారం మంత్రి పదవులనుండి వైదొలిగినవారిని తిరిగి పదవులలోకి తీసుకుంటే ప్రసక్తి కూడా లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

కామరాజ్ పథకం క్రింద నిష్క్రమించిన వారికి తిరిగి మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించవలసిందిగా ఒక విలేకరి కోరిన మీదట శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా చెప్పారు:

"మంత్రి వర్గంలో మార్పులు చేయాలని అనుకోవడం లేదు. భవిష్యత్తును గురించి చెప్పలేను. ప్రస్తుతానికి మట్టుకు అటువంటి మార్పులు జరగవు. అసలా మాటలే అనుకోవడం లేదు"

కామరాజ్ పథకం లక్ష్యం కొంత వరకు నెరవేరినదని శ్రీ నెహ్రూ అన్నారు.

కామరాజ్ పథకం వల్ల కొందరు కాంగ్రెస్ వారుల ఆలోచనలలో కొంత మార్పువచ్చినదని, వారి నడత కూడా కొంత మారినదని ఆయన అన్నారు.

ఒక విలేకరి: ఉత్తరప్రదేశ్‌లోనో?

శ్రీ నెహ్రూ: ఉత్తరప్రదేశ్ గొడవకు కామరాజ్ పథకం కారణంకానే కాదు.

ప్రజా సోషలిస్టుపార్టీల సోషలిస్టీకరణ, కమ్యూనిస్టుపార్టీ చీలిక గురించి వ్యాఖ్యానించవలసిందిగా విలేకరులు కోరారు.

ఫలానా విధంగా చేయడం చేయకపోవడమన్నది వాళ్ళకు సంబంధించిన విషయమని శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు.

## సూడాన్ అధ్యక్షుడు తాజ్‌మహల్ సందర్శన

ఆగ్రా, మే 22 (పి. టి. ఐ)

సూడాన్ అధ్యక్షుడు అబూద్ నేడు ఉదయం తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఆయన వెంట ముగ్గురు (సూడాన్) మంత్రులుకూడ వున్నారు. న్యూఢిల్లీ నుండి, భారత రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ సూడాన్ అధ్యక్షుని పరివారంవెంట వెళ్లారు. అధ్యక్షుడు అబూద్ సపరివారంగా ఆగ్రా కోటనుకూడ సందర్శించారు. తాజ్‌ను గురించి తమకు కలిగిన అభిప్రాయాలను తెలుపవలసిందిగా అడిగిన ప్రశ్నకు అబూద్ తెలిపిన జవాబులో తాము జీవితంలో ఇక్కడనే గడిపామని ఈ కట్టడపు సౌందర్యం తమను ముగ్ధులను చేసిందని అన్నారు.

## 'ఇంతటితో నా జీవితం సమాప్తం కాబోతుంది లేదు'

— ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, మే 22 (పి.టి.ఐ)

"నా జీవితం అంత త్వరగా పరిసమాప్తం కాబోవడంలేదు" అని శ్రీ నెహ్రూ పత్రికా గోష్ఠిలో అన్నారు.

"సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడవలసిన అవసరం దృష్ట్యా, మీరు మీ జీవిత కాలంలోనే మీ తర్వాత ప్రధాని పదవిని ఎవరు స్వీకరించాలన్న సమస్యను పరిష్కరించకూడదా?" అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు నెహ్రూ పై సమాధానం చెప్పారు. శ్రీ నెహ్రూ అలా జవాబు చెప్పేసరికి, సంప్రదాయ విరుద్ధమైనప్పటికీ, గోష్ఠికి హాజరైన 200 మంది విలేకరులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధీని ప్రధాని పదవికి సిద్ధం చేయడంలేదని ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రధాని చెప్పిన విషయాన్ని విలేకరిప్రస్తావించి వారమని విషయం అడిగాడు.

శ్రీ నెహ్రూ: ఫలానా సమాధానం రాబట్టాలని వేసిన ప్రశ్నఅది.

విలేకరి: కానైతే ఇది అందరి నోటా వింటున్నదే.

శ్రీ నెహ్రూ: నా జీవితం అంత త్వరగా పరిసమాప్తం కాబోవడం లేదు.

మరో విలేకరి: పని చాలా భారమైన దృష్ట్యా మీరు రిటైర్ అయి ఒక పలహారు డి ప్రతిపత్తితో వ్యవహరించాలని కొందరు మాచిస్తున్నారు. ఆ విషయమేమైనా ఆలోచించారా?

శ్రీ నెహ్రూ: అవును. ఆలోచించాను. ఎవరైనా అలా చెప్పినప్పుడల్లా కొంతసేపు దాన్నిగురించి ఆలోచిస్తుంటాను.

ఛాంపియన్ అటుకుల మిషను



* పరిమితమైన పెట్టుబడితో హామిల్ స్థాపించి వేల రూపాయలు ఆర్జించండి.
* ఈ పటిష్టమైన మిషన్ రోజుకు 1 టన్ను అటుకులు తయారు చేయగలదు.

ఉచిత కరపత్రములకు వ్రాయండి

ఆశోకా ఇంజనీరింగ్ వర్క్స్

ఫోన్: 23343. 16-2-600. మహారాజ్‌గంజ్, హైద్రాబాద్.




పనామా

ప్రత్యేకతలో చేయువారు.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

ఇవి చివరి వీల్పువరకూ మంచివి

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

Greens Advtg.

## పంచాంగం

శనివారం

23-5-1964

శ్రీ క్రోధి సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి ఉదయం 8-36 వరకు. తిథి వగలు 4-31 వరకు నక్షత్రం రాత్రి 10-41 మీద లు 12-27 వరకు. ప్రత్యేకతిథి

వ్యాపారస్తులకు:- పెద్ద పెద్ద రాశి మార్పులుండవు. పత్తి నూల మంది నూనెలు గింజలు లాభకరం ఉండును కంపెనీ షేర్లు పెరుగుదల

రైతులకు:- సాయంకాలం నాలు గంటలవరకు వ్యవసాయపు పనులకు మంచిదికాదు

మంచిచేష్టలు:- పెద్దలను దర్శించుటకు. మిత్రుల సహాయము పొందుటకు మంచిది పెట్టుబడుల విషయములో జాగ్రత్త అవసరం. స్థిరాస్తి లావాదేవీలకు చిక్కులు కన్పించును.

అదృష్ట సంఖ్యలు:- 6-8-3

# ఆంధ్రభూమి

శనివారం. 23 మే 1964

## ప్రధాని నెహ్రూ గోష్ఠి

చాలా మాసాల తరువాత ప్రధాని నెహ్రూ నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించడం సంతోషకరం. విలేకరులగోష్ఠులలో నెహ్రూ ప్రసంగాలు. అభిప్రాయ ప్రకటనలు,యిబ్బందికరమైన ప్రశ్నలకు చతురంగా యిచ్చే జవాబులు, చలోక్తులు రక్తి వంతంగా ఉత్తేజకరంగా ఉంటాయి. వాటివల్ల ఎంతో ప్రయోజనం ఉండేది.క్రిందటి జనవరిలో అస్వస్థత తరువాత జరిగిన మొదటి గోష్ఠి నిన్న టిది. అందువల్ల దానికొక ప్రత్యేకత ఉంది. క్రమంగా నెహ్రూ తన పూర్వపు కార్య క్రమాలన్నింటినీ చూసుకో గల్గడం అందరికీ ఆనంద దాయకం.

ఐతే నిన్నటి గోష్ఠి మాత్రం అతి పూర్వపు గోష్ఠులవలె లేదు. వెనుకటి ఉత్సాహం. ఉల్లాసం వాక్చాతుర్యం,— అవిపలలో లోపించాయి. అంతా సాదాగా గడిచిపోయింది. అనేక సమస్యల ప్రసక్తి వచ్చింది గాని అన్నింటికీ ప్రధాని అంటీ ముట్టనట్లుగా ముక్తసరిగా జవాబులు చెప్పారు. క్రమంగా మరికొన్ని గోష్ఠులు జరిగిన తర్వాత వెనుకటి రక్తి వంతమైన వాతావరణం రావచ్చును.

రాజకీయ వాక్చాతుర్యం లోనూ, ఆంగ్లభాషా నియోగంలోనూ మహాపండితుడైన నెహ్రూ కొన్ని కొన్ని సమస్యలను వివరిస్తే అంతవరకూ మనకున్న అవగాహనకూడా కలుగుతారి మరింత అయోమయంలో పడతాము స్పష్టంగా వివరించడానికి యిష్టంలేని కొన్ని రాజకీయ సమస్యలను ప్రధాని మాటల గారడీతో వర్ణించి చివరకు వినేవారిని దిగ్భ్రాంతుల్ని చేస్తారు. అస్పష్టంగా చెప్పడం అందరు రాజకీయ నాయకులకూ అలవాటే: ఐతే ప్రధాని కున్న భావనాశక్తి, భాషాపాటవం, ఇదమిత్థంగా ఏమీ తేల్చని గంభీర పదాల కూర్పూ — అవి ఆయన ప్రత్యేకత ఉత్తుంగమైన అర్థ వేర్పణ కలిగిస్తున్నట్లుగా భ్రాంతి కలిగిస్తాయి. కాని నిజానికి ఏమీ చెప్పవు.

నిన్నటిగోష్ఠిలో ఇండియా—పాకిస్తాన్ సంబంధాల ప్రసక్తి వచ్చినప్పుడు, ప్రధాని రెండు మాటలు వాడారు. ఆంగ్లంలో "కాన్‌స్టిట్యూషనల్ అప్రోచ్" అన్నారు. మొదటి మాటకు రాజ్యాంగ సంబంధమైనది అని అర్థం రెండవ మాటకు వైఖరి, దృక్పథం,ఆలోచనా రీతి అని అర్థం చెప్పుకోవచ్చు. "కాన్‌స్టిట్యూషనల్ అప్రోచ్" అనే మార్గంలో సమస్యను పునరాలోచించి ఉభయ దేశాలూరాకలిసి పరిష్కరించుకో గల్గితే బాగుండునేమోనని కొంత కాలంగా తాను అలోచిస్తున్నారట అంటే అర్థం ఏమిటో ప్పుడప్పుడే తాను కూడా చెప్పలేరట ఏవో కొన్ని స్పష్టమైన భావాలు మెదలుతూండవచ్చు. వాటికింకా ఒక ఆకారం రాకపోయిఉండాలి లేదా యిప్పుడప్పుడే వాటి గురించి బహిరంగంగా ప్రస్తావించడం సుచితి కాదని ఆ విధంగా సూచించి సదలి వేసి ఉండాలి. ఏమైతేనేం ఆయన మనస్సులో ఏముందో పై భావాలవల్ల నిశితరాజకీయ భిజ్ఞులకు కూడా అంతుచిక్కక పోవచ్చు. పైగా రకరకాల ఊహాగానాలకు తావిచ్చినట్లయింది.

దీనితోపాటే షేక్ అబ్దుల్లా ప్రసక్తి వచ్చింది. అబ్దుల్లా విషయంలో కూడా తన ఆలోచనలను నిగూఢంగానే ఉంచారు. కాశ్మీర్ అనేది ప్రత్యేక సమస్యగా షేక్ సాహెబ్ చూడడం లేదనీ ఇండో—పాకిస్తాన్ సంబంధాలలో ఒక భాగంగా చూస్తున్నారనీ తదనుగుణంగా పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నారనీ నెహ్రూ అన్నారు షేక్ అబ్దుల్లాలక్షిస్తున్న దేమిటో యిప్పటికి ఏదీ స్పష్టం కాలేదుగాని. ఆయన వాదన ప్రభావం నెహ్రూపై కొంచెం కొంచెంగా పడుతున్నట్లనిపిస్తున్నది.

గోష్ఠిలో లావోస్ కల్లోల పరిస్థితి నుండి, శ్రీమతి తారకేశ్వరీసిన్హాపై ఆరోపణల ఉదంతందాకా చాలా విషయాలు వచ్చాయి. అన్నింటి గురించీ నెహ్రూ చాలా అస్పష్టంగానే మాటాడారు. శ్రీమతి సిన్హా రాజీనామా చేయాలని తను సూచించవలసినప్రసక్తి లేనే లేదన్నారు విషయం యింకా పరిశీలనలో ఉందన్నారు. ఒక్క విషయంలో మాత్రం ప్రధాని స్పష్టంగా మాటాడారు. బ్యాంకులను జాతీయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు నెహ్రూ స్పష్టీకరణ బ్యాంకింగు వర్గాలకు. భారీ వర్తక వాణిజ్య వర్గాలకూ ధైర్యాన్నిస్తుంది. శ్రీకృష్ణ మీనన్ వర్గానికి కొంత ఆశాభంగం కలుగుతుంది. బ్యాంకులను ప్రభుత్వపరం చేస్తే గాని ఆర్థిక వ్యవస్థను కట్రోలు చేయడం కష్టమని నిన్న మొన్న ఏ. ఐ. సి. సి సమావేశంలో కృష్ణమీనన్ ఘాటుగా ప్రసంగించారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీలోనే తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నాయి. బ్యాంకుల జాతీయకరణకు ఆర్థిక మంత్రి పూర్తిగా వ్యతిరేకి. ప్రస్తుతానికి ప్రధాని నెహ్రూ టి.టి.కె.ను సమర్థిస్తున్నారు. మున్ముందు ఏం జరుగుతుందో తెలియదు.

అధిక ధరల సమస్యగురించి కూడా ప్రధాని వెలిబుచ్చిన అభిప్రాయాలు నిరాశాకరంగానే ఉన్నాయి: అధిక ధరలు అత్యధిక ప్రజానీకాన్ని క్షోభ పెడుతున్నాయనే నైతికమైన ఆగ్రహం నెహ్రూకులేదు నిదానంగా ఆలోచించి అవసరమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందని ఎటూ తేల్చకండా చెప్పారు. ప్రధాని నుండి

## పైనా సాహచర్యకాలపును అరికట్టడంలో అమెరికాతోడ్పాటు

రక్షణమంత్రి చవాన్ హామీ

హామిల్టన్, మే 22

ఆస్ట్రేలియాలో పైనా ప్రవేశమును అరికట్టే కృషిలో అమెరికాకు ఇండియా సాయపడుతుందని భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న అక్కడ అన్నారు.

సెనెట్ ప్రశ్నోత్తరాలలో సమాధానాలు చెప్పిన వింధంగా అయిన పైవిధంగా అన్నారు

అన్నిరకాల వాతావరణాలలోనూ సగన పథంలో విమాన చలన సూపర్ సానిక్ వేగ యుద్ధ విమానాలు భారత దేశానికి అత్యావశ్యకమని ఆయన పునరుద్ఘాటించారు

యుఏ-104 విమానాలను లభింపచేసుకోవడానికి యత్నిస్తున్నామనీ ఎదువల్లనంటే హిమాలయా పర్వత ప్రాంతంలో వైమానిక రక్షణకు అవే అవసరమని ఆయన అన్నారు

అటువంటి విమానాలు అవసరమని గత సంవత్సరం జరిగిన వైమానిక విన్యాసాలలో దుజుపైనదని ఆయన అన్నారు

అమెరికా సెనేట్ అధికారులూ, రక్షణ శాఖ అధికారులు కూడా విందుకు హాజరయ్యారు

ఇండియా తన రక్షణశక్తిని పెంపొందించుకున్నదని చైనా మళ్ళీ దాడి చేసే పక్షంలో ఈసారి బాగా ప్రతిఘటించగలమనీ, శ్రీ చవాన్ అన్నారు

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికే కాక భారత్ భూభాగంనుండి దానిని గెంటివేయడానికి కూడా ఇండియా ప్రతిజ్ఞ చైనా కొన్నదనీ, ఇది త్వరలో సాధ్యపడుతుందనే విషయం భారత్ నమ్మకతపై ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు

రక్షణ వియత్నాం లావోస్‌లలో అమెరికా కార్యక్రమాన్ని గురించి ప్రస్తావించగా ఆ ప్రాంతంలో చైనాను ప్రతిఘటించే కృషిలో ఇండియా సాయపడుతుందని ఆయన సమాధానమిచ్చారు. రక్షణవియత్నాం లావోస్ సమస్యలను చైనా నిరోధించడానికి రాజకీయంగా పనిచేయగలిగేలా ఉండ నివ్వబడినవనీ తలియవస్తున్నది. పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు జనరల్ డిగాల్‌ను ఏయే ప్రశ్నలు వేయాలో కూడా ముందుగానే నిర్ణయింపబడినవి.

### ఫ్రెంచి ప్రజల దృష్టిలో డిగాల్

ఫ్రెంచి ప్రజల దృష్టిలో జనరల్ డిగాల్ ఫ్రాన్స్ దేశంయొక్క అవతార మూర్తియే. ప్రజలు అతన్ని ఎన్నుకొనడం వలననే అతనికి అంత అధికారం వచ్చింది. ఇప్పటికి అతని అధ్యక్షపదవి ఇంకా 18 నెలలు ఉంటుంది. అయినా ఇప్పటినుంచీ మరొక వ్యక్తి అధ్యక్షపదవికి ఆశించి, ఎన్నికలకు నిలుచోబోతున్నాడంటే, జనరల్ డిగాల్ అనుచరులకు మంటగానే ఉంటుంది పార్లమెంటరీ సంబంధాలకొరకైతే ఏర్పాటు చేయబడిన దేశాంగ కార్యదర్శి శ్రీ పిర్రెడ్యూమాస్ ఇలా చేయడం ఫ్రాన్స్‌లో జనరల్ డిగాల్‌తో పోటీచేయగల వ్యక్తి ఉన్నాడా? మొన్నటిదాకా అటువంటివ్యక్తి ఎవరూ లేరనే అందరి అభిప్రాయ మూను అయితే కొన్ని వేలలుగా 'లెక్స్‌ప్రెస్' అను పేరుంచి వారపత్రికకు 'శ్రీ X' అను పెద్దమనిషి అధ్యక్షపదవికి జనరల్ డిగాల్‌తో పోటీ చేయనున్నాడని ప్రచురిస్తున్నది ఈ X ఎవరాఅని ఇన్నాళ్ళనుంచీ అందరూ తటపటాయిస్తున్నారు గుప్తంగా ఉంచబడిన ఈ మనిషి మారేల్స్ పట్టణానికి మేయర్ గా ఉన్న శ్రీ డిఫెర్ అని ఇప్పుడే తెలియవచ్చారు. జనరల్ డిగాల్ ను గెలవడానికి శ్రీ డిఫెర్ కు ఎంతమాత్రం అవకాశం ఉన్నది? శ్రీ డిఫెర్ డిగాల్ తో పోల్చి చూస్తే బుడతడే బుడతడు బూచిని గెలవగలడా అని ఈ వ్యాసకర్త పరిశీలిస్తున్నారు.

జనరల్ డిగాల్‌కు ఫ్రాన్స్‌లో తనను మించగలిగిన వ్యక్తి లేడనే నమ్మకం. మొన్న మొన్న పత్రికా ప్రతినిధులతో సమావేశమై అధ్యక్షుని అధికారాలూ, తాను ఆయన వివరించారు. దాని ప్రకారం చూస్తే ఫ్రెంచి అధ్యక్షునికి పూర్వపు నెపోలియన్ బోనపార్టితో సమానహక్కులు పట్టుకొన్నారనే చెప్పాలి చట్ట సభల మీద మరియు న్యాయస్థానాల మీద మరియు కూడా అధ్యక్షునికి అధికారం ఉన్నట్లు మాట్లాడారు ప్రజాస్వామిక దేశాలలో ఎక్కడా అధ్యక్షునికి ఇంతగా సర్వాధికారం లేదు. చివరకు జనరల్ డిగాల్ ఉద్దేశంలో పత్రికలకు కూడా ఏ మాత్రము స్వాతంత్ర్యము లేదనీ. పత్రికలు అధ్యక్షుని అభిప్రాయాలను ప్రజలకు అందజేయడానికే ఉండనివ్వబడినవనీ తలియవస్తున్నది. పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు జనరల్ డిగాల్‌ను ఏయే ప్రశ్నలు వేయాలో కూడా ముందుగానే నిర్ణయింపబడినవి.

### డిఫెర్ కు అవకాశం ఉన్నదా?

మరి ఇప్పుడు ఫ్రెంచి కెన్నెడీ అయిన శ్రీ గాస్టన్ డిఫెర్ కు గెలిచే అవకాశం ఎంతమాత్రం ఉన్నది? ఇదంతా పత్రికల వాళ్ళ ఆడంబరంగా ప్రారంభంఅయినది. శ్రీ X రహస్యం ఉన్నంతసేపు 'లెక్స్‌ప్రెస్' పత్రికలో తానా హడావుడీ జరిగినది. డిగాల్ అనుచరులు ఈ గొడవంతా చూచి "మాకుడిగాల్ ఉన్నాడు, మీకో ఎవరో అనామకుడు ఉన్నాడు" అని గేలి చేశారు

"లెక్స్‌ప్రెస్" పత్రికాధికారులు పత్రికావిజయాన్ని మాత్రమేకాక ప్రభుత్వాధికారాన్ని కూడా కోరినవారు ప్రజలకు ఉన్న విషయాలు చెప్పడమే కాక వారిని తమ పలుకుబడిలోకి తెచ్చుకోవాలని వాళ్ళ ఆశ. పత్రికా రంగం శ్రీ పియర్ మెండిస్-ఫ్రాన్స్‌ను పరిపాలించారు కాని అప్పుడు వార్తా హడావుడి ఎక్కువ కాలం సాగలేదు: దానితో మెండిస్-ఫ్రాన్స్‌ను పరులుకొన్నాడు డిగాల్ గెలుపొందడానికి ముందు అతన్ని ఎలా గైనా పడగొట్టాలని అతన్ని ఖండిస్తూ ఎన్నో వ్యాసాలు ప్రచురించారు. అయితే సఫలత లేదు.

డిగాల్ అధ్యక్షియాతో యుద్ధాన్ని ముగించాడు విప్లవాలు వచ్చే ప్రమాదం లేకుండా చేశాడు. ఎన్నికలలోను, ప్రజాభిప్రాయసేకరణలలోనూ విజయం సాధించాడు. 'లెక్స్‌ప్రెస్' జరగవని ఘోషించినవన్నీ జరిపి చూపించాడు మరి ఇప్పుడు ఇదే పత్రిక శ్రీ X ను వెనక వేసుకు వచ్చింది అనగా శ్రీ గాస్టన్ డిఫెర్ ను బలపరుస్తున్నదన్నమాట. డిఫెర్ దక్షిణ ఫ్రాన్స్‌లో చాలా పలుకుబడిగలవాడు. అతనికి అక్కడ ఉన్న ప్రాబల్యం పారిశ్రామికులూ, ఓడ యజమానులూ బలంగల డిగాల్‌తో పోటీఅంటూ ఎవరైనా చేయగలుగుతే అతను ఒక్కడే డిఫెర్ కు సమర్థుడనీ, నీతిపరుడనీ పేరు ఉన్నది. అతని నాయకత్వం క్రింద మార్సేల్స్ పట్టణం ఎంతో పురోగమించి ఉన్నది. సమయానుకూలంగా వ్యవహరించగలిగిన శక్తి అతనికి ఉన్నది.

### పార్టీ అధికారులకి విధానం

అయితే శ్రీ డిఫెర్ ముందటమొదట శ్రీ X అను పేరు ఎందుకు పెట్టుకోవాలి అని అడుగవచ్చు. సోషలిస్టుపార్టీ కార్యదర్శియైన గై మోలెట్ అభ్యర్థిగా నిలవకుండా వుండడానికి చేసిన హంగామా అదంతా. మధ్య తరగతి ప్రజలు అతన్ని ఇష్టపడకపోవడం మూలాన తెలివితేటలతో అతన్ని తప్పించవలసి వచ్చింది డిఫెర్ ను ఒక్కమాటుగా కాకుండ క్రమక్రమంగా బహిరంగపరచడం కొరకై అతంతు జరుపవలసి వచ్చింది అధ్యక్ష పదవి అభ్యర్థికి పార్టీ కార్యదర్శి కన్న ఎక్కువ అధికారం ఉంటుంది. అందుచేత చతురతతో మోలెట్‌ను తప్పించడానికి డిఫెర్ ను కొంత కాలం రహస్యంగా ఉంచారు. నిజానికి డిఫెర్ జనరల్ డిగాల్ తోపాటే పోటీ చేస్తుంటే — గై మోలెట్ పోటీ అయితే ఇది బహిరంగంగా చెప్పుకోనేది కాదు.

శ్రీ డిఫెర్ ను నిలుచోబెట్టిన వారి వాదం ఇది: "జనరల్ డిగాల్‌కు ఎదురెత్తుగా నిలబడి గెలవగలమని కాదు పేము చెప్పేది. ఐతే ఇంతవరకు ప్రజాస్వామ్య పద్ధతుల మీద మరొక అభ్యర్థి నిలుచోలేకపోయినది, ఇప్పుడు మేము

(మిగతా 8వ కాలంలో)

## రాజకీయ పత్రికావలోకనం

### బుడతడూ, బూచీ : రాబోవు ఫ్రెంచిఎన్నికలు

ఇండియా పత్రికలలో X అనే గుర్తును చేయని పదార్థాన్నిగాని తలియని అంటేనుగాని సూచించడానికి ఉపయోగిస్తారు అ ఫక్కీ ననుసరించి ఇదమిత్థమని అతియని వ్యక్తిని శ్రీ X అని పిలువవచ్చు. ఫ్రాన్స్‌లో అధ్యక్షపదవికి రానున్న ఎన్నికలలో జనరల్ డిగాల్‌తో పోటీచేయగలిగిన వ్యక్తి శ్రీ X ఒకరు ఉన్నటు "లెక్స్‌ప్రెస్" అను ఫ్రెంచి వారపత్రిక ఉదహరిస్తూ వచ్చినది ఆ X యొక్క కాళ్ళూ చేతులూ మొండెమూ ఫోటోతీసి ప్రచురిస్తూ వచ్చినది ఈ మనిషి ఎవరా అని సామాన్య ప్రజలేకాక డిగాల్ అనుచరులు కూడా కుతూహలపడుతూవచ్చారు. ఇప్పుడు ఒక రోజున జనరల్ డిగాల్ కూడా "శ్రీ X అనేవాడు జనరల్ డిగాల్ కాక మరెవరు?" అనడందాకా వచ్చినది అయితే శ్రీ X జనరల్ డిగాల్ కాదనీ, మాన్సేల్స్ పట్టణపు మేయర్ గా ఉన్న శ్రీ డిఫెర్ అని ఇప్పుడు అందరికీ తెలిసినది

జనరల్ డిగాల్‌కు ఫ్రాన్స్‌లో తనను మించగలిగిన వ్యక్తి లేడనే నమ్మకం. మొన్న మొన్న పత్రికా ప్రతినిధులతో సమావేశమై అధ్యక్షుని అధికారాలూ, తాను ఆయన వివరించారు. దాని ప్రకారం చూస్తే ఫ్రెంచి అధ్యక్షునికి పూర్వపు నెపోలియన్ బోనపార్టితో సమానహక్కులు పట్టుకొన్నారనే చెప్పాలి చట్ట సభల మీద మరియు న్యాయస్థానాల మీద మరియు కూడా అధ్యక్షునికి అధికారం ఉన్నట్లు మాట్లాడారు ప్రజాస్వామిక దేశాలలో ఎక్కడా అధ్యక్షునికి ఇంతగా సర్వాధికారం లేదు. చివరకు జనరల్ డిగాల్ ఉద్దేశంలో పత్రికలకు కూడా ఏ మాత్రము స్వాతంత్ర్యము లేదనీ. పత్రికలు అధ్యక్షుని అభిప్రాయాలను ప్రజలకు అందజేయడానికే ఉండనివ్వబడినవనీ తలియవస్తున్నది. పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు జనరల్ డిగాల్‌ను ఏయే ప్రశ్నలు వేయాలో కూడా ముందుగానే నిర్ణయింపబడినవి.

### ఫ్రెంచి ప్రజల దృష్టిలో డిగాల్

ఫ్రెంచి ప్రజల దృష్టిలో జనరల్ డిగాల్ ఫ్రాన్స్ దేశంయొక్క అవతార మూర్తియే. ప్రజలు అతన్ని ఎన్నుకొనడం వలననే అతనికి అంత అధికారం వచ్చింది. ఇప్పటికి అతని అధ్యక్షపదవి ఇంకా 18 నెలలు ఉంటుంది. అయినా ఇప్పటినుంచీ మరొక వ్యక్తి అధ్యక్షపదవికి ఆశించి, ఎన్నికలకు నిలుచోబోతున్నాడంటే, జనరల్ డిగాల్ అనుచరులకు మంటగానే ఉంటుంది పార్లమెంటరీ సంబంధాలకొరకైతే ఏర్పాటు చేయబడిన దేశాంగ కార్యదర్శి శ్రీ పిర్రెడ్యూమాస్ ఇలా చేయడం ఫ్రాన్స్‌లో జనరల్ డిగాల్ తో పోటీచేయగల వ్యక్తి ఉన్నాడా? మొన్నటిదాకా అటువంటివ్యక్తి ఎవరూ లేరనే అందరి అభిప్రాయ మూను అయితే కొన్ని వేలలుగా 'లెక్స్‌ప్రెస్' అను పేరుంచి వారపత్రికకు 'శ్రీ X' అను పెద్దమనిషి అధ్యక్షపదవికి జనరల్ డిగాల్ తో పోటీ చేయనున్నాడని ప్రచురిస్తున్నది ఈ X ఎవరాఅని ఇన్నాళ్ళనుంచీ అందరూ తటపటాయిస్తున్నారు గుప్తంగా ఉంచబడిన ఈ మనిషి మారేల్స్ పట్టణానికి మేయర్ గా ఉన్న శ్రీ డిఫెర్ అని ఇప్పుడే తెలియవచ్చారు. జనరల్ డిగాల్ ను గెలవడానికి శ్రీ డిఫెర్ కు ఎంతమాత్రం అవకాశం ఉన్నది? శ్రీ డిఫెర్ డిగాల్ తో పోల్చి చూస్తే బుడతడే బుడతడు బూచిని గెలవగలడా అని ఈ వ్యాసకర్త పరిశీలిస్తున్నారు.

కొన్నాడు: "వ్యక్తిగతవర్గ నాయకులు అత్యవసరమైన సమస్యలను విడిచిపెట్టి ఇప్పటి నుంచీ ఎన్నికలకోసం తాపత్రయపడుతున్నారు. జనరల్ డిగాల్ జీవితకాలంలోనే మరొక వ్యక్తి అధ్యక్షపదవిని ఆక్రమించకోరడం చాలా అనుచితమని డిగాల్ అనుచరుల ఉద్దేశం

జనరల్ డిగాల్ ప్రజలదృష్టిలో పట్టి రాజకీయ నాయకుడు కాదు మిగతా రాజకీయ నాయకులవలె డిగాల్ తన పార్టీ లాభంకోసంకాని తనలాభంకోసం కాని ఎప్పుడూ వ్యవహరించడనీ. దేశంలోని ప్రజల అభ్యుదయమే అతను వాంఛించేదనీ వాళ్ళ ఉద్దేశం. ఇదే జనరల్ డిగాల్‌కు ఉన్నబలం అంతా. ఇది వరలో అమెరికా అధ్యక్షుడుగా ఉన్న జనరల్ ఐసన్‌హోవర్ కు కూడా ఇటువంటి ప్రతిష్ఠయే గొప్ప బలంగాఉండేది. అతన్నికూడా 'రాజకీయాలకు అతీతుడుగా భావించేవారు. కెన్నెడీతో పోటీకి రిపబ్లికన్ అభ్యర్థిగా ఐసన్‌హోవర్ ని బ్రుండి ఉన్నట్లయితే కెన్నెడి గెలిచి ఉండేవాడు కాడు

### డిఫెర్ కు అవకాశం ఉన్నదా?

మరి ఇప్పుడు ఫ్రెంచి కెన్నెడీ అయిన శ్రీ గాస్టన్ డిఫెర్ కు గెలిచే అవకాశం ఎంతమాత్రం ఉన్నది? ఇదంతా పత్రికల వాళ్ళ ఆడంబరంగా ప్రారంభంఅయినది. శ్రీ X రహస్యం ఉన్నంతసేపు 'లెక్స్‌ప్రెస్' పత్రికలో తానా హడావుడీ జరిగినది. డిగాల్ అనుచరులు ఈ గొడవంతా చూచి "మాకుడిగాల్ ఉన్నాడు, మీకో ఎవరో అనామకుడు ఉన్నాడు" అని గేలి చేశారు

"లెక్స్‌ప్రెస్" పత్రికాధికారులు పత్రికావిజయాన్ని మాత్రమేకాక ప్రభుత్వాధికారాన్ని కూడా కోరినవారు ప్రజలకు ఉన్న విషయాలు చెప్పడమే కాక వారిని తమ పలుకుబడిలోకి తెచ్చుకోవాలని వాళ్ళ ఆశ. పత్రికా రంగం శ్రీ పియర్ మెండిస్-ఫ్రాన్స్‌ను పరిపాలించారు కాని అప్పుడు హడావుడి ఎక్కువ కాలం సాగలేదు: దానితో మెండిస్-ఫ్రాన్స్‌ను పరులుకొన్నాడు డిగాల్ గెలుపొందడానికి ముందు అతన్ని ఎలాగైనా పడగొట్టాలని అతన్ని ఖండిస్తూ ఎన్నో వ్యాసాలు ప్రచురించారు అయితే సఫలత లేదు.

డిగాల్ అధ్యక్షియాతో యుద్ధాన్ని ముగించాడు విప్లవాలు వచ్చే ప్రమాదం లేకుండా చేశాడు. ఎన్నికలలోను, ప్రజాభిప్రాయసేకరణలలోనూ విజయం సాధించాడు. 'లెక్స్‌ప్రెస్' జరగవని ఘోషించినవన్నీ జరిపి చూపించాడు మరి ఇప్పుడు ఇదే పత్రిక శ్రీ X ను వెనక వేసుకు వచ్చింది అనగా శ్రీ గాస్టన్ డిఫెర్ ను బలపరుస్తున్నదన్నమాట. డిఫెర్ దక్షిణ ఫ్రాన్స్‌లో చాలా పలుకుబడిగలవాడు. అతనికి అక్కడ ఉన్న ప్రాబల్యం పారిశ్రామికులూ, ఓడ యజమానులూ బలంగల డిగాల్‌తో పోటీఅంటూ ఎవరైనా చేయగలుగుతే అతను ఒక్కడే డిఫెర్ కు సమర్థుడనీ, నీతిపరుడనీ పేరు ఉన్నది. అతని నాయకత్వం క్రింద మార్సేల్స్ పట్టణం ఎంతో పురోగమించి ఉన్నది. సమయానుకూలంగా వ్యవహరించగలిగిన శక్తి అతనికి ఉన్నది.

### పార్టీ అధికారులకి విధానం

అయితే శ్రీ డిఫెర్ ముందటమొదట శ్రీ X అను పేరు ఎందుకు పెట్టుకోవాలి అని అడుగవచ్చు. సోషలిస్టుపార్టీ కార్యదర్శియైన గై మోలెట్ అభ్యర్థిగా నిలవకుండా వుండడానికి చేసిన హంగామా అదంతా. మధ్య తరగతి ప్రజలు అతన్ని ఇష్టపడకపోవడం మూలాన తెలివితేటలతో అతన్ని తప్పించవలసి వచ్చింది డిఫెర్ ను ఒక్కమాటుగా కాకుండ క్రమక్రమంగా బహిరంగపరచడం కొరకై అతంతు జరుపవలసి వచ్చింది అధ్యక్ష పదవి అభ్యర్థికి పార్టీ కార్యదర్శి కన్న ఎక్కువ అధికారం ఉంటుంది. అందుచేత చతురతతో మోలెట్‌ను తప్పించడానికి డిఫెర్ ను కొంతకాలం రహస్యంగా ఉంచారు. నిజానికి డిఫెర్ జనరల్ డిగాల్ తోపాటే పోటీ చేస్తుంటే — గై మోలెట్ పోటీ అయితే ఇది బహిరంగంగా చెప్పుకోనేది కాదు.

శ్రీ డిఫెర్ ను నిలుచోబెట్టిన వారి వాదం ఇది: "జనరల్ డిగాల్‌కు ఎదురెత్తుగా నిలబడి గెలవగలమని కాదు పేము చెప్పేది. ఐతే ఇంతవరకు ప్రజాస్వామ్య పద్ధతుల మీద మరొక అభ్యర్థి నిలుచోలేకపోయినది, ఇప్పుడు మేము

(మిగతా 8వ కాలంలో)

## ఆంధ్రప్రదేశ్ సరిహద్దులవివాదాలు:ఒకసూచన

దాదాపు మూడునాలుగేళ్ల నుండి నానుడుగానుండిన, మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదాలు త్వరలో పరిష్కరింపబడగలవని. నిశ్చయంగా తెలిపోయింది. యూనియన్ హోంమంత్రి శ్రీ నందా ఈ వివాదాలను పరిశీలించి, ఈ సంవత్సరం ఆగస్టులోగా పరిష్కారం కుదుర్చుతామని. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్‌కు మహారాష్ట్ర ఏకీకరణ సంఘమువారికి హామీయిచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీ నందా ఈ విషయమునుగురించి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పతో కూడ మాట్లాడినట్లును, అందులకతడు కొంత వరకు తన సమ్మతిని తెలియజేసినట్లును గూడ నిశ్చయముగ తెలియుచున్నది. ఇంతేకాక, మైసూరు ప్రభుత్వం వారికి ఒక మహారాష్ట్రతోనేగాక, మరి కొన్ని యిరుగుపొరుగు రాష్ట్రాలతో గూడ అతి అవసరమగు సరిహద్దు వివాదాలు గలవనియు, ఈ వివాదాలకు సంబంధించిన ప్రతిపాదన మైసూరు శాసనసభలో చర్చింపబడుచున్నదనియు, శ్రీ నిజలింగప్ప హోంమంత్రికి తెలియజేసినట్లు తెలియుచున్నది. వీనికి తోడుగ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్, మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుతం రక్షణ మంత్రియగు శ్రీ వై. బి. చవాన్, శ్రీ హెచ్. వి. పటాస్కర్ మొదలగు మహారాష్ట్ర నాయకులందరూ ఒకే పట్టుదలతో, తమకు గల పలుకుబడిని సంపూర్ణంగా వినియోగించుచూ, ఈ సమస్యను త్వరలో పరిష్కరించి వేయివలయునని, కేంద్ర ప్రభుత్వంవారిని వత్తిడిచేస్తూ అందుకు వలయుచర్యలను గైకొంటూ వున్నందున, యిక ఎవ్వరడ్డుపడినను అగక, ఈ వివాదాలు త్వరలో తప్పక పరిష్కారం కాగలవనుట తథ్యం.

ఈ లాటి పదవశాళమును ఆంధ్ర ప్రభుత్వం వారుకూడ, ఇరుగుపొరుగు రాష్ట్రాల నుండ తమకు న్యాయంగా రావలసియుండు తెలుగు ప్రాంతాలను రాబట్టుకొనుటకు వెంటనే ప్రయత్నింపవలసియున్నది. యదార్థమునకు తక్కిన రాష్ట్రాలకంటె, ఆంధ్ర ప్రభుత్వంవారివే యిరుగుపొరుగు రాష్ట్రాలనుండి పెక్కు ప్రాంతాలు రావలసియున్నది. గాని, అదియేమి దురదృష్టమోకాని, ఆంధ్ర ప్రభుత్వం యీ ముఖ్యమైన సమస్య పట్ల, తగిన ప్రయత్నమును, పట్టుదలను జూపక, ఏమో తమకు పట్టపట్లుండుట విచారకరం. ఇరుగుపొరుగు రాష్ట్రాలలో, ఆంధ్ర రాష్ట్రమును ఆనుకొనియుంది, అత్యధిక సంఖ్యాకులుగా ఆంధ్రులేయుండు ప్రాంతాలను ప్రజాస్వామిక పరిపాలనదృష్ట్యా ఆంధ్రరాష్ట్రములోనికి రాబట్టుకొనవలసిన ఆవశ్యకతను గురించి. ఆంధ్రశాసనసభలో కి. శే. శ్రీ ప్రకాశంపంతులు, ముఖ్యమంత్రిగా నుండినప్పటినుండి పెక్కుసార్లు

## కె.ఎస్.కోదండరామయ్య

చర్చింపబడి, ఏకగ్రీవంగా, తీర్మానింపబడింది. కాని యింతవరకు ఆంధ్రప్రభుత్వం యీ విషయంగా ఏలాటి ప్రయత్నమును జేయక. దానిని తీర్మాన రూపంగానే యుంచియున్నారు.

ఆవల, ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాలలో, ఆంధ్రులకే చాలా అన్యాయం జరిగింది. ఆ వివాదాలలో ఒక పెద్ద భాగం గుండిన హోసూరు-వేపనపల్లి పాళెం (1200 చ. మైళ్లు) సమస్య యింకను అపరిష్కృతంగానేవుంది. మధ్యవర్తిగా వచ్చినశ్రీ పటాస్కర్ మద్రాసుప్రభుత్వం వారొసగినతప్పుడుపటాలనుఆధారంగా నుంచుకొని యేవేవో కల్ల బొల్లి వాదాలను జూపి, హోసూరు సమస్యను ప్రత్యేకంగా పరిష్కరించు కొనవలసి యున్నదని చెప్పి, దానిని అలాగేవుంచివేశారు. అందువలన, ఆ వివాదం యింకా ఆలాగే నానుడుగానే వుంది. ఆంధ్ర-మద్రాసు సరిహద్దుల పరిష్కారానికి ఆంధ్ర ప్రభుత్వం వారు చెప్పిన సూత్రాలను త్రోసిపుచ్చి మదరాసు వారుతమకనుకూలంగా ఏర్పరచుకొన్న సూత్రాలన్నీ పరమాధారములుగా భావించి, పటాస్కర్ ఆంధ్రులకు తగని అన్యాయం గలిగించారు. గాని మహారాష్ట్ర మైసూరు సరిహద్దు వివాదాలకు మాత్రం శ్రీ పటాస్కర్ మదరాసువారి సూత్రాలకు స్వస్తి చెప్పి, ఆంధ్రప్రభుత్వం వారి సూత్రాలనే ఉపయోగించి. నివేదికను తయార

# టెలిఫోన్ పరిశ్రమలో కొత్త పరికరాల ఉత్పత్తి

## బెల్జియం సంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ మే 21

బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో క్రాస్ బార్ టెలిఫోన్ పరికరాలను తయారు చేసే నిమిత్తం భారత ప్రభుత్వం ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ బెల్ టెలిఫోన్ మాన్యుఫాక్చరింగు కంపెనీల మధ్య ఒప్పందాలు నేడు జరిగాయి

బెల్జియంలోని బెల్ టెలిఫోన్ మాన్యుఫాక్చరింగు కంపెనీకి క్రాస్ బార్ టెలిఫోన్ పరికరాలకోసం తంతి తపాలా శాఖ ఆర్డరు నివ్వడం కొంచెం ఆలస్యమైంది. ఢిల్లీ, మద్రాసులలోని టెలిఫోన్ వ్యవస్థలను విస్తృతపరచడానికి ఆనాలలో మూడు కార్పొరేషన్లు ఆటోమేటిక్ పద్ధతికు ఎక్స్‌ఛేంజిలను టెలికొల్పడానికి పై పరికరాలు వుపయోగిస్తాయి

## దుకాణాలకు మొహరం సెలవు

హైదరాబాదు. మే 21

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతం దుకాణాలు వ్యాపార సంస్థలచట్టం క్రింద మొహరం పండుగ సందర్భంగా 28-5-64వ తేదీ, పైచట్టం వర్తించే ప్రదేశాలలోనే దుకాణాలు, వ్యాపార సంస్థలలో పనిచేసే వారందరికీ, జీతం నష్టంలేకుండా సెలవు దినంగా ప్రకటించబడింది అందువల్ల దుకాణాలు తదితర వ్యాపారసంస్థల యజమానులు తమ ఉద్యోగులకు మే 28వ తేదీని జీతంతో కూడిన సెలవు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

## దేశంలో తయారైన మట్టి తవ్వకం యంత్రాలు

### ఆంధ్రతోసహా నాలుగు రాష్ట్రాలకు సరఫరా

న్యూఢిల్లీ మే 21

భారతదేశంలో కూర్చిన మొదటి లాటు మట్టి తవ్వకం యంత్రాలను బెంగుళూరులో యీ నెల 23వ తేదీ శనివారం జరిగే సభలో రక్షణ ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య నాలుగు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులకు అందజేస్తారు

ఆ నాలుగు రాష్ట్రాలు యిప్పటికి దాదాపు మైసూరు ఆంధ్రప్రదేశ్ గుజరాత్

హిందూస్థాన్ విమానాల ఫ్యాక్టరీలో రైలు పెట్టెల తయారీ విభాగంలో యీ యంత్రాలను కూర్చారు ఈ విభాగాన్ని హిందుస్థాన్ విమానాల ఫ్యాక్టరీవారు వేరుచేసి కొత్తగా ఏర్పడిన భారత్ మట్టి తవ్వకం యంత్రాల ఉత్పత్తి సంస్థ అనే ప్రభుత్వ వ్యాపార సంస్థతో కలపాలని తలపెట్టారు ఈ సంస్థ యిటీవలే నమోదు చేయబడింది

భారత మట్టి తవ్వకం యంత్రాల ఉత్పత్తి సంస్థ కోలారు బంగారు గనుల ప్రాంతంలో 1600 కరాలవి స్థలంలో నెలకొల్పబడుతుంది ఈ స్థలాన్ని మైసూరు ప్రభుత్వం ఉచితంగా యిచ్చింది ఈ సంస్థ మూలధనం రూ 10 1/2 కోట్లు ఇరు అమెరికా వ్యాపార సంస్థ సాంకేతిక సహకారంతో యిక్కడ భారీ మట్టి తవ్వకం యంత్రాలు ఉత్పత్తి అవుతాయి

రైలు పెట్టెల తయారీ విభాగం డెప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ కె పి.పి మీనన్ మరియు కొత్త సంస్థకు మేనేజింగు డైరెక్టరుగా నియమించారు

## నాగపూర్‌లో అగ్ని ప్రమాదం

### ఇద్దరిమృతి నలుగురికి గాయాలు

నాగపూర్ మే 21

నాగపూర్ నగరంలోని ఇత్వారీ ప్రాంతంలో నేటి ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంవల్ల ఇద్దరు మృతి చెందారు నలుగురు గాయపడ్డారు. భవనంలోని క్రిందిభాగంలో ఒక గదిలో పేలుడుపదార్థం నిల్వచేసిన కారణంగా మంటలు బయలుదేరినాయి ఈగదిని ఛపాకాయాను నిలవచేయటానికి వినియోగించారు.

అగ్నిమాపకదళంలోని ఒక సభ్యునితో కూడా కలిపి మొత్తం నలుగురు గాయపడ్డారు వారిని హాస్పిటల్‌లో చేర్చారు. కూలిన భవన శిథిలాలలో ఇద్దరు చిక్కుపడి ఉన్నారని భావిస్తున్నారు.

## అమెరికా హామీ

(1 వ పేజీ తరువాయి)

వచ్చు

రక్షణపరికరాలు ముఖ్యంగా మందుగుండుసామగ్రి చిన్నరకం ఆయుధాల ఉత్పత్తి చేసుకోవడానికి విషయంలో కూడా సహాయం అందజేస్తామని అమెరికా హామీ ఇచ్చింది

21 దేవజనుల సైన్యాన్ని ఆధునిక పద్ధతులలో తీర్చిదిద్దడానికికూడా అమెరికా చివరకు అంగీకరించింది

యఫ్-104 విమానాల ధర ఎక్కువ కాబట్టి కొన్నిటిని మాత్రమే సరఫరా చేయగలమని. ఎఫ్-6ఎ ఎఫ్-5ఎలను కొనాలయితే ఎక్కువ వస్తానని క్రిచవాన్‌కు వారు వివరించినట్టు తెలుస్తున్నది

## మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

### వచ్చేవారం జాబితా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 21

ప్రదేశ్ కాంగ్రెసు వచ్చేవారం లోపలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషను ఎన్నికలలో పోటీచేసే పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించినపుడు ఆశ్చర్యం కలిగించ వచ్చును

మునిసిపల్ కార్పొరేషనులో అధికార పార్టీ అయిన కాంగ్రెసు 94 స్థానాలలో 61 స్థానాలు కలిగివుంది ఇప్పుడు కాంగ్రెసు 94 స్థానాలకు పోటీ పడుతుంది.

నగర కాంగ్రెసు సివిక్ బోర్డునకు ఆదివారానికి 94 స్థానాలకు 366 దరఖాస్తులు వచ్చినాయి దరఖాస్తుల పరిశీలనకై సివిక్ బోర్డు ఇప్పటివరకు ఏడు సమావేశములు సమావేశమైంది ఈబోర్డు దరఖాస్తుల పరిశీలనా సంతరం తమ సిఫారసులను ప్రదేశ్ సివిక్ బోర్డునకు అందజేస్తుంది అపుడు బోర్డు అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తుంది. రేపు ఉదయం బోర్డు సమావేశమైనపుడు అభ్యర్థుల జాబితాను తుది సారిగా పరిశీలించి అంతిమ నిర్ణయం తీసుకుంది.

వచ్చేవారం నాలుగు సంవత్సరాల కాలంలో కార్పొరేషన్‌లో సూచనలకు ప్రవేశపెట్టించాలని సివిక్ బోర్డు ఆదుర్దా జెందుతూందని ప్రస్తుత సూచనలవల్ల తెలుస్తుంది ఈ అభిప్రాయం సఫలత జరిగితే సివిక్ బోర్డు పనితనం కార్పొరేషన్ సభ్యులు కాని వారి నుండి 2/3 మంతులు అభ్యర్థులను ఎన్నుకోవలసి వుంటుంది బోర్డులోని సభ్యుల దృష్టిలో ప్రస్తుతం యిదే ధోరణిలో ఉన్నట్టు కనిపిస్తుంది

గతంలో ఎన్నికలలో అధికారి అభ్యర్థులకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెసులోని తిరుగుబాటు దారుల పట్ల సివిక్ బోర్డు ఏ విధమైన దృక్పథం కలిగివుందో యింకా తెలియలేదు కొన్ని వ్యక్తిగత కేసుల సందర్భంలో పునరాలోచన చేయాలని అధిక సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నప్పటికీ, కొందరు సభ్యులు మాత్రం కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలో తిరుగుబాటు దారులైన కాంగ్రెసు వాదులను చర్చించటానికి సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నారు

ప్రస్తుతం కార్పొరేషను సభ్యులుగా నున్న వారిలో క్రమ విరుద్ధ చర్యలకు పాల్పడినట్టు ఆరోపణ చేయబడిన వారికి కాంగ్రెసు టిక్కెట్లు లభించే అవకాశం కనిపించటం లేదు.

కాంగ్రెసు అభ్యర్థులలో మూడింట రెండు వంతులు క్రొత్తవారు కావటం వల్ల వివిధ వర్గాల వారికి—స్త్రీలు అల్పసంఖ్యాకులు మొదలైన వారికి సముచితమైన ప్రాధాన్యం యివ్వబడుతుంది. ఈ తడవ జరిగే కార్పొరేషను ఎన్నికలలో ఎక్కువ మంది స్త్రీలు ఉత్తీర్ణులు కావాలనే దృఢవిశ్వాసం కనిపిస్తూంది. అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులు యువజనసాయకులు కూడా ఇతోధికమైన ప్రాతినిధ్యం వహిస్తారు.

పటిష్టమైన విద్యార్హతలు గల డాక్టర్లు ఉపాధ్యాయులు, న్యాయవాదులు అధిక సంఖ్యలో కార్పొరేషనుకు ఎన్నిక కావాలని మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ అలిపాటి వెంకటరామయ్య ఇటీవలచేసిన బహిరంగ ప్రకటన, సివిక్ బోర్డు సభ్యుల ఆలోచనకు ప్రేరణ కలిగించింది. నిరక్షర వర్గంలో పలుకుబడి కలిగి, పైన పేర్కొనిన అర్హతలు గల ప్రముఖ వ్యక్తుల కొరకు ఇపుడు తీవ్రమైన అన్వేషణ కొనసాగుతూంది. కాని ఎన్నికలలో ఉత్తీర్ణులయ్యే అభ్యర్థులలో అధిక సంఖ్యాకులు, గడచిన రెండు సంవత్సరాలలో కాంగ్రెసు కార్యకర్తలు, ప్రజాహిత సేవారంగంలో ప్రముఖ స్థానం అలంకరించి ప్రజలతో సన్నిహిత సంబంధాలు గల వ్యక్తులు అయివుండాలి

నగర కాంగ్రెసు సివిక్ బోర్డు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయాన్ని గురించి చేసిన సిఫారసులను ప్రదేశ్ కాంగ్రెసు కమిటి ఏర్పాటు చేసినట్టి ప్రదేశ్ సివిక్ బోర్డు ఈ నెల 24వ తేదీనాడు పరిశీలన జరిపి అనుమతి రోజున తుది నిర్ణయం చేసి జాబితా ప్రకటిస్తుంది. నామినేషను పత్రాలు దాఖలు చేయటానికి నిర్ణయించిన తుదిగడువు మే 27.

ఈ లోపల ఇతర రాజకీయ పార్టీల వారు, ప్రదేశ్ సివిక్ బోర్డు నిర్ణయాల వల్ల కలిగే నిరాశామాలకై, అత్యంతాసక్తితో నిరీక్షిస్తూ, అవెనుక తమ పార్టీల అభ్యర్థులను నిర్ణయించాలనుకుంటున్నారు. కాంగ్రెసు టిక్కెటు నిరసించబడిన అభ్యర్థులకు. యితర పార్టీల టిక్కెట్లు యివ్వకూడదని జనసంఘం మొదలైనపార్టీలు స్పష్టీకరించినాయి

## హరీశ్వర దయాల్ భౌతిక కాయం

### భాట్మాండూ లెచ్చే ప్రయత్నాలు విఫలం

భాట్మాండూ, మే 21

మంగళవారం రాత్రి మరణించిన నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ హరీశ్వర్ దయాల్ భౌతిక కాయాన్ని 11000 అడుగుల ఎత్తుగల సుమేరు బజార్ నుండి దీనుకు రావడానికి నేపాల్ భారత వైమానిక దళాలు చేసిన ప్రయత్నాలు వాతావరణ పరిస్థితులు అనుకూలించనందువల్ల విఫలమైనాయి.

# విదేశ మారకద్రవ్య నిబంధనల సడలింపు

బొంబాయి, మే 21

విదేశ ప్రయాణాలకు విదేశమారకం ఇచ్చే నిబంధనలలో వయోజన దరఖాస్తుల మంజూరీ విషయంలో రిజర్వ్ బ్యాంకు నేడు కొన్ని కన్సెషన్‌లు ప్రకటించినది

1 విదేశాలలో నిత్యజీవితావసర ధరలు పెరిగినందున కొన్ని రకాల విదేశ ప్రయాణాలుచేసే వారికి దినభత్యం పెంచారు

2. విదేశ ప్రభుత్వాలు, కార్మిక సంఘాలు, వాణిజ్యసంస్థలు, విద్యా సాంస్కృతిక ఆరోగ్య సంస్థలు పూర్తి ఖర్చులు భరించే షరతులపై పంపిన ఆహ్వానాలను పురస్కరించుకొని వెళ్లే వారి జేబులఖర్చునిమిత్తం కొంతపరిమిత మొత్తం ఇస్తారు.

(3) విదేశ కంపెనీలకాలూకు భారతీయ డైరెక్టర్లకు నిర్వహాకాధికారులకు ఆ కంపెనీలే ఖర్చులన్నీ భరించే షరతులపై ప్రయాణానుమతి ఇస్తారు

(4) భాయంగా దొరికే ఉద్యోగానికి వెళ్లేవారికి సాధారణంగా మొదటి మూడు నెలలకే ప్రయాణానుమతి ఇస్తారు తర్వాత గడువు పొడిగించుకోవచ్చు

(5) తలిదండ్రులను కాని పిల్లలను కాని చూడటానికి వెళ్లేవారివిషయంలో తప్ప ప్రైవేట్ వ్యక్తుల ఆతిథ్యంపై వెళ్లేవారి ప్రయాణానుమతి లభించదు. ఇదే సమయ శాస్త్రప్రవేత్తలు విద్యావేత్తలు నిపుణులవిషయంలో బ్యాంకు విడిగా నిర్ణయం గైకొంటుంది

(6) విదేశ స్కాలర్‌షిప్పులు పొందిన విద్యార్థులకు ప్రయాణానుమతి ఇస్తారు

(7) ప్రత్యేక పరిస్థితులలో తప్ప విదేశాలలో స్థిరనివాస మేర్పరచుకోదలచిన భారతపౌరులెవరికీ మారకద్రవ్య మార్పిడి సౌకర్యాలు ఇవ్వరు.

## వాణిజ్య సమాచారం

### నగర షేర్ మార్కెట్‌లో ఆజమ్‌జాహీ వాటాల ధర తగుముఖం

హైదరాబాదు మే 21

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం పరిమితంగా జరిగింది టెక్స్‌టైల్స్‌లో ఆజమ్‌జాహీ మిల్స్ వాటాల ధరలో ఒక్కరూపాయి తగ్గింది వజీర్ సుల్తాన్ వాటాధర నిన్నటి ముగింపు సమయానికంటె 65 నయా పైసలు తగ్గింది ఆజంజాహీ వాటాల ధర 40-0 వజీర్ సుల్తాన్ 34-75 మిగతా కంపెనీల వాటాలధరలలో ఎట్టి మార్పు లేదు

బొంబాయి:- బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు కూడా మందకొడిగానే సాగింది. టెక్స్‌టైల్స్ తదితర కంపెనీలకే వ్యాపారం పరిమితమైంది సుగర్, ప్లాంటింగ్సు పట్ల నిరాసక్తత యథాతథంగా ఉన్నది

కలకత్తా:- కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నిర్ణీత పారిశ్రామిక సంస్థలకు లోగడ వాటాల్లో నష్టం నేడు కొంత వరకూ పూడింది

### నూనె గింజలు

హైదరాబాద్ మార్కెట్‌లో వేరుశనగమూనె ఏప్రిల్ జూన్ వాయిదా వ్యాపారలూ వేరుశనగ వాయిదా వ్యాపారములూ అసలు జరగలేదు

బొంబాయి స్టాక్ వాయిదా వ్యాపారం పరిగా జరగలేదు.

బొంబాయి మార్కెట్‌లో ఐసిసి మొగలాయి జరిల్లా ఆగస్టు వాయిదా ముగింపుధర 725.50 మే వాయిదా ముగింపుధర 726-00.

## నగర మార్కెట్

### కొత్తూరి సత్యనారాయణ

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం

గురువారం 21-5-64

| | | |
|---|---|---|
| తెల్ల జొన్నలు | 56-00 | 58-00 |
| చట్టి జొన్నలు | 48-00 | 49-00 |
| పచ్చ జొన్నలు | 43-00 | 47-00 |
| పసుపు | 150-00 | 153-00 |
| పెద్ద కందులు | 82-00 | 84-00 |
| ఎర్ర కందులు | 77-00 | 81-00 |
| మక్క గోధుమలు | 77-00 | 82-50 |
| కుసుమలు | 65-00 | 70-00 |
| నువ్వులు | 130-00 | 140-00 |
| యిలాతివలుకు | 88-00 | 95-00 |
| పెద్దయిలాతి | 122-00 | 125-00 |
| ఆముదాలు | 64-00 | 66-00 |
| పత్తిగింజలు | 38-00 | 42-00 |
| మూనె | 22-00 | — |
| పెద్ద కందిపప్పు | 100-00 | 113-00 |
| చిన్న కందిపప్పు | 104-00 | 106-00 |
| మినప పప్పు | 92-00 | 94-00 |
| పెసర పప్పు | 106-00 | 110-00 |
| సెనగ పప్పు | 75-00 | 78-00 |
| నీరు సెనగ పప్పు | 89-00 | 89-00 |
| లంక పప్పు | 74-00 | — |
| ధనియాలు | 168-00 | 175-00 |
| పెసలు | 77-00 | 82-50 |
| మినుములు | 65-00 | 70-00 |
| సెనగలు | 64-00 | 65-50 |
| ఉలవలు | 37-50 | 38-50 |
| వెల్లుల్లి | 68-00 | 74-00 |
| మిర్చి | 160-00 | 205-00 |
| కొత్త చింతపండు | 77-00 | 95-00 |
| ఉల్లిగడ్డ | 14-00 | 18-00 |
| బి గోధుమలు | 85-00 | 88-00 |

## దక్షిణ వియత్నామ్‌లో సమితి బలాలకయ్యే వ్యయం

### వాటా భరించడానికి అమెరికా సంసిద్ధత

ఐక్యరాజ్యసమితి, మే 21

దక్షిణవియత్నామ్ కాంబోడియా సరిహద్దులలో సుస్థిరతను పునరుద్ధరించడానికి సమితి అధ్వర్యంలో ఒక సంస్థను ఏర్పాటు చేయడం వాంఛనీయమని భావించే పక్షంలో ఐక్యరాజ్య సమితి బలాలకు పారితోషికం అందజేయడానికి తమ దేశం సిద్ధంగా ఉన్నదని భద్రతామండలికి అమెరికా తెలిపింది

దక్షిణవియత్నామ్‌లో సరిహద్దులపోరాటం జరుగుతున్న కమ్యూనిస్టులపై అంతర్జాతీయ అసమ్మతి ఏర్పడడం సంఘం ఎట్టి పర్యవసానాలకైనా సిద్ధమని అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడు స్టీవెన్‌సన్ అన్నారు.

## గోవాపై డాక్యుమెంటరీ చిత్రం

పాంబమ్, మే21:

కేంద్ర ప్రభుత్వ ఫిలిమ్సు శాఖ గోవాపై, యిప్పుడు 100 అడుగుల డాక్యుమెంటరీ లెక్కలలు చిత్రాన్ని నిర్మాణం చేస్తుంది.


## కావలెను

ఘట్కేశ్వర్‌లోని ఒక ఫ్యాక్టరీలో పనిచేయడానికి టర్నర్లు, ఫిట్టర్లు క్వాలిఫికేషన్ వయస్సు, అనుభవము తెలుపుతూ బాక్స్ నం 8-5-37కు దరఖాస్తులు పంపవలసినదిగా కోరుచున్నాము


## నోటిఫికేషన్

బొల్లారం వికారాబాదు పట్టణాలలో ప్రభుత్వ జేబిక్ ట్రయినింగ్ స్కూళ్ళలో నిర్వహించే సెకండరీ ఎలిమెంటరీ గేదు బేసిక్ ట్రయినింగ్ కోర్సులు 1964-66 తరగతులలో (తెలుగు మీడియము మాత్రమే) శిక్షణ పొందే నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| సీట్ల సంఖ్య:- ఇ జి బి టి- | ఎస్ జి. బి టి. |
|---|---|
| బొల్లారం-50 | బొల్లారం-50 |
| వికారాబాద్ .50. | |

1. అర్హతలు -

ఎస్ జి.బి.టి:- హెచ్ ఎస్ సి లేక ఎస్ ఎస్ ఎల్.సి: పరీక్ష ప్యాసయి ఉండవలెను వివిధ సబ్జక్టులలో ఈ క్రింది విధంగా మార్కులు వచ్చిన పక్షంలో కంపార్ట్‌మెంటల్‌గా ప్యాసయిన అభ్యర్థులు కూడా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు

ఇంగ్లీషు-40 ఫస్ట్ లాంగ్వేజ్ మాతృభాష) లేక సెకండ్ లాంగ్వేజ్-40. ఎలిమెంటరీ లెక్కలు-35 జనరల్ లేక డొమెస్టిక్ సైన్సు-30. హిస్టరీ లేక సివిక్స్-30. ఆప్షనల్ 35

ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్తు వారి విశారద సర్టిఫికెట్. మిడిల్‌లో భూషణ్ విశారద. మాట్రిక్యులేషన్ పరీక్షలలో సహా ఇతర సమానమైన పరీక్షలలో ప్యాసయిన అభ్యర్థులు కూడా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు.

ఇ జి బి టి:- 8వ తరగతి (కొత్త పద్ధతి) లేక 7వ తరగతి (పాతపద్ధతి) పరీక్షలో కృతార్థులై ఉండాలి.

2. వయస్సు:- 1-7-64వ తేదీకి 16 సంవత్సరములు నిండి ఉండాలి. అయితే 25 సంవత్సరములు నిండరాదు.

3. స్టైపండు;- ఎస్ జి బి.టి తరగతులలో శిక్షణపొందేవారికి 35 రూపాయలు. ఇ జి బి టి. తరగతులలోశిక్షణ పొందే వారికి 30 రూపాయలు స్టైపండు ఇవ్వబడును. ఒక్కొక్క తరగతిలో 50 మంది శిక్షణ పొందడానికి మంజూరు లభించింది వీటిలో 40 సీట్లు స్టైపండరివి మిగతా 10సీట్లు వాన్ స్టైపండరివి.

4. శిక్షణపొందేవారు యావన్మంది హాస్టల్‌లోనే ఉండాలి.

5. సెలక్టు అయిన అభ్యర్థులు ట్రయినింగులో చేరే ముందు నిబంధనల ప్రకారం సెక్యూరిటీ బాండు అగ్రిమెంటు వ్రాసి ఇవ్వాలి

6. నాన్‌ముస్లిములు కూడా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. అయితే ముస్లిముల అభ్యర్థులు తగుసంఖ్యలో లభించనప్పుడు మాత్రమే వారి దరఖాస్తులు పరిశీలించబడును.

7 ఈ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరురోజు 1964 జూన్ 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు)

8. శిక్షణపొందడానికి గర్భిణీస్త్రీలు అర్హులుకారు.

9 1964 మార్చిలో హెచ్. యస్. సి పరీక్షకు హాజరయిన అభ్యర్థులు ఫలితాలు తెలియనప్పటికి దరఖాస్తులు సమర్పించుకోవచ్చు, అయితే వారు హెచ్ యస్. సి పరీక్షలో కృతార్థులైనట్టుగా ఇంటరవ్యూ సమయానికి సర్టిఫికెట్టు దాఖలుచేయాలి.

10. నిర్ణీత ప్రోఫార్మలోకల దరఖాస్తులను అభ్యర్థులు తమ స్వదస్తూరితో పూర్తిచేసి వంపాలి స్టాంపులు అతికించినవారు పై స్వంతంగా అటెస్టుచిరునామా ప్రకారం 10 వయాపైసల తపాలాబిళ్ళ జతపరచి పంపడంద్వారా కానీ స్వయంగా వచ్చికానీ ఈ కార్యాలయం నుండి దరఖాస్తుఫారములు పొందవచ్చు.

11. ట్రాన్స్‌ఫరీ సర్టిఫికెట్లు మరియు వలసిన ఇతర సర్టిఫికెట్ల (అర్హతలు, ముల్కీ, కులం) అటెస్టు చేయబడిన ప్రతులను తప్పక జతపరచాలి.

12. పై నోటిఫికేషన్ సమాచారంలో ఏదిలేనప్పటికి అదరఖాస్తును తృణీకరించడం జరుగుతుంది

13. అభ్యర్థినులు వివాహిత స్త్రీలైన పక్షంలో ట్రైనింగు తరగతులలో పూర్తికాలం తన భార్య శిక్షణపొందడానికి తనకెట్టి అభ్యంతరం లేదని పేర్కొంటూ భర్తసమ్మతి తెలిపిన పత్రాలను దరఖాస్తుకు జతపరచాలి.

14. సికిందరాబాదులో ఉన్న హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి ఉదయం 11 గం. లకు అసలు సర్టిఫికెట్లతో స్వంతఖర్చులపై ఈదిగువ తెలిపిన తేదీలలో అభ్యర్థులు ఇంటర్ వ్యూకు హాజరుకావాలి.

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్ 10-6-64.

ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్ 11-6-64

ఇంటర్ వ్యూ తేదీ గురించి ప్రత్యేకంగా అభ్యర్థికి వ్రాసి తెలియజేయడం జరగదు. ఇంటర్ వ్యూ జరపబడనున్న అభ్యర్థుల జాబితాను ఈ కార్యాలయం నోటీసు బోర్డుపై 1964 జూన్ 4వ తేదీన ఉంచుతారు.

జిల్లా విద్యాశాఖాధికారి,
హైదరాబాద్ డివిజన్, సికిందరాబాద్

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తెలంగాణ ఇరిగేషన్ ప్రాజక్ట్స్ సర్కిల్
నారాయణగూడ-హైదరాబాదు-(ఏ. పి.)

కిన్నెరసాని పాజెక్టు కొత్తగూడెం. ఖమ్మం జిల్లా

ఈ పత్రికలో ప్రకటింపబడిన పెండరు ప్రకటన నీటి సరఫరా కాలువ నిర్మాణము మైళ్ళు/0 నుండి 60వరకు, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా క్రమములో ఇందు మూలమున ప్రకటించునదేమనగా మొదట ప్రకటించిన తేదీలో ఈ దిగువ మార్పుచేయబడినది

| | |
|---|---|
| 1. పెండరు డాక్యుమెంట్లు కొనుటకు ఇవ్వవలసిన దరఖాస్తు పొందుతేది | 5-6-1964 నుండి 9-6-1964 |
| 2. పెండరు పనులు ఆఖరు తేది. | 10-6-1964 గం॥ సా॥ 3-30 వరకు |

ఆర్. సి. రావు
సూపరింటెండింగు ఇంజనీయర్. తెలంగాణా
ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్ హైదరాబాదు.


# ఫైటింగ్ కుస్తీలు

1964 మే 24వ తేదీ ఆదివారం సాయంకాలం 7 గంటలకు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్.

రెండవ చరిత్రాత్మకమైన టాగ్ టీము

నిబంధనలతో నిమిత్తం లేకుండా గంటసేపు కుస్తీ సాగుతుంది.

ఈ బ్రహ్మాండమైన యుద్ధంలో విదేశ వస్తాదులపై విజయం సాధించడానికిగాను షేర్ ఎ హింద్ రంధావా పంజాబ్‌కు చెందిన వసంత్ సింగ్ నుపిలిపించారు నిబంధనలతోనిమిత్తం లేకుండాగంటసేపు నిర్విరామంగా మల్లయుద్ధానికి రావలసినదిగా మే 17వ తేదీనాడు ఆయన చేసిన సవాలును పురస్కరించుకొని ఈ ఏర్పాటు జరిగినది.

పోటీ పరిణామాలకు పూర్తిగా తామే బాధ్యులమని మల్లయోధులు అండర్ టేకింగ్ ఇచ్చారు అయినప్పటికీ పోటీ యొక్క అసాధారణ స్వరూపం దృష్ట్యా ప్రమోటర్లు కూడా వీలైన ప్రతి జాగ్రత్తగైకొని మల్లయోధులను అదుపులో పెట్టడానికి ఒక రెఫరీకి బదులు ముగ్గురిని నియమిస్తున్నారు. ఇద్దరు రెఫరీలు రింగ్‌కు బయట ఉంటారు ఒకరు రింగ్‌లో ఉంటారు.

భారతీయ జిట్టు
(ఇద్దరు మల్లయోధులు)

రంధావా & వసంత్ సింగ్
షేర్-ఎ-హింద్ పంజాబ్ ధాలివాల్

తో

యురోపియన్ జిట్టు

బ్రూనో ఎర్లింగ్‌టన్ & సన్ ఆఫ్ కాంగ్
ఈమేనియా జైంట్ కింగ్ కాంగ్ అన్నకుమారుడు

ఒక మనిషిని కాళ్ళు పట్టుకొని నిలువుగా ఎత్తగల బలశాలి మరియు

మరి మూడు ఆసక్తి జనకమైన పోటీలు

ప్రవేశ రుసుము రు 10, 5, 2-50, 1-25

అడ్వాన్సుబుకింగు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌నుంచి ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు గలదు

స్త్రీలకు ప్రత్యేక స్థల ఏర్పాటు చేయబడింది

నిర్వాహకులు: నేషనల్ ఎంటర్‌టైనర్స్ సిండికేట్

సహకారం: అవసరాన్నిబట్టి కార్యక్రమం మార్చబడును


## స్వాతంత్ర్యం ఆపదలో వుంది, శాయశక్తులా దాన్ని పరిరక్షించండి

—జవహర్‌లాల్ నెహ్రూ



ఎక్కువ ఉత్పత్తులు, తక్కువ వినియోగం

అభివృద్ధి ఫలములన్నీ దేశరక్షణకే తొలి హక్కు. మనం ఉత్పత్తులను ఎక్కువచేసి, వినియోగాన్ని తక్కువ చేయాలి. తద్వారా రక్షణకు ఎక్కువ వస్తువులు, సేవలు లభ్యపడేటట్టుచేయాలి. ఎరలను అదుపులో వుంచడానికి కూడా అలాగే సహాయపడుతుంది. అధిక వ్యయాన్ని, దుబారాను వారించి.

మీ మితవ్యయ నిష్ఠ దేశానికి రక్ష

DA 64/F

# ఇప్పటికి 3124 పంచాయతీ కమిటీలకు ఏకగ్రీవ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 21

రాష్ట్రంలోని 15000 గ్రామపంచాయతీలలోను సుమారు 3124 గ్రామపంచాయతీలు తమ సభ్యులను పోటీ లేకుండా ఎన్నుకున్నట్లు వేటి రాత్రి 9 గంటల వరకు రాజధానికి అందిన సమాచారంవల్ల తెలుస్తోంది.

పంచాయతీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు, నగదు బహుమతులను యిస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

వివిధ కారణాలవల్ల 10పంచాయతీలలో ఎన్నికలను నిలుపు చేసినట్టు కర్నూలులోని ఆంధ్రభూమి విలేఖరి తెలియచేస్తున్నారు. జిల్లాలోని 911 పంచాయతీలలోని 359 గ్రామపంచాయతీలకు పోటీలేకుండా ఎన్నికలు జరిగాయి. మొత్తం పంచాయతీల సంఖ్యలో యిది 40 శాతం

గ్రామపంచాయతీకి అందరూ మహిళలనే ఎన్నుకున్న గౌరవం తూర్పు గోదావరి జిల్లాలోని బి సావరానికి దక్కింది.

తూర్పుగోదావరి జిల్లాలో 845 గ్రామపంచాయతీలలోను, 357 గ్రామపంచాయతీలలో జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి(ఇటీవలమంత్రిగా నియమించబడ్డారు) కృషి ఫలితంగా ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయని కాకినాడ ఆంధ్రభూమి విలేఖరి వ్రాస్తున్నారు. ఇంకా అనేక యితర గ్రామాలలో కూడా ఏకగ్రీవ ఎన్నికలు జరగగలవని భావిస్తున్నట్టు శ్రీ రామస్వామి చెప్పారు.

ఖమ్మం జిల్లాలోని 391 గ్రామపంచాయతీలలోను 171 గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు చెప్పారు. కనీసం మరో 20 గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు జరగగలవని ఆయన అన్నారు.

నామినేషన్లు ఉపసంహరించుకోవటానికి యీ నెల 22 గడువు తేదీ.

హైదరాబాదు జిల్లాలోని396పంచాయతీలలో 195 గ్రామపంచాయతీలకు; నల్లగొండ జిల్లాలోని 149 గ్రామపంచాయతీలలో 148 గ్రామపంచాయతీలకు; నిజామాబాదు జిల్లాలోని 401 గ్రామపంచాయతీలలో 175 గ్రామపంచాయతీలకు; కరీంనగర్ జిల్లాలోని 670 గ్రామపంచాయతీలలోను 299 గ్రామపంచాయతీలకు ఏకగ్రీవఎన్నికలు జరిగాయి.

పశ్చిమ గోదావరి జిల్లాలో 144 గ్రామపంచాయతీలలోను, అనంతపురం జిల్లాలోని 229 గ్రామపంచాయతీలలోను, విశాఖపట్నం జిల్లాలోని 360 గ్రామపంచాయతీలలోను కృష్ణా జిల్లాలోని. 181 గ్రామపంచాయతీలలోను, నెల్లూరు జిల్లాలోని 100 గ్రామపంచాయతీలలోను, చిత్తూరు జిల్లాలోని 421 గ్రామపంచాయతీలలోను కూడా ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి.

## లక్ష రూపాయల వ్యయంతో పంత్ జీవిత చరిత్ర రచన

న్యూఢిల్లీ, మే 21

స్వర్గీయ గోవింద వల్లభ్‌పంత్ సమగ్ర జీవిత చరిత్రను రెండేళ్ళలో లక్ష రూపాయలకు మించిన వ్యయంతో హిందీలో వ్రాయించడానికి పంత్ స్మారకనిధి సంఘం నేడిక్కడ సంఘాధ్యక్షుడు శ్రీ టి టి కృష్ణమాచారి ఇంట్లో సమావేశమై నిర్ణయించినది. వెయ్యి పేజీలు ఉండే ఈ గ్రంథ రచన కమిటీకి డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షుడుగా ఉంటారు. ఆయనే ప్రధాన సంపాదకుడుగా ఉంటారు

## సవరణవల్ల ప్రైమరీ సభ్యుల వోటింగ్ హక్కు పరిమితం కాలేదు

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 21

బొంబాయి ఎ ఐ సి సి సమావేశంలో ప్రైమరీ సభ్యుల వోటింగు హక్కులకు సంబంధించి పార్టీ నియమావళిలో చేసిన సవరణ వల్ల ప్రైమరీ సభ్యుల వోటింగు హక్కు లేదా పరిమితం కావని ఎ ఐ సి సి కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ చెప్పారు. ఈ సవరణవల్ల బ్లాక్ కమిటీలకు వోటిచేసే హక్కు మాత్రమే పరిమితమైనది. బ్లాకుస్థాయి వరకు ప్రైమరీ సభ్యులు వోటింగ్‌లో పాల్గొనవచ్చు. పీరు కాక ఎన్నికైన 30 మంది క్రియాశీల సభ్యులు జిల్లా కమిటీలకు, ప్రదేశ్ కమిటీకి డెలిగేట్లను ఎన్నుకొంటారు. ఇదివరకటి పద్ధతిప్రకారం మండలకాంగ్రెస్ కమిటీలలోని ఎన్నికైన సభ్యులకు మాత్రమే డివిజిలకు, వినిసికి వోటుచేసే అధికారం ఉండేది. అంటే ఈమార్పులవల్ల ప్రైమరీ సభ్యుల వోటింగు హక్కులు యథాతథంగా ఉండటమేగాక క్రియాశీల సభ్యుల వోటింగు హక్కులు విస్తృతమైనాయి.

## ప్రధాని నెహ్రూతో అబూద్ చర్చలు

న్యూఢిల్లీ, మే 21

సూడాన్ అధ్యక్షుడు అబూద్, ప్రధాని నెహ్రూలేదు 45 నిముషాలసేపు చర్చించారు. ఇండియా సూడాన్‌లకు అనేకత్రగల విషయాలతో పాటు అనేక ఇతర విషయాలపై కూడా వారు చర్చించినట్టు తెలుస్తున్నది. చైనా పర్యటనానంతరం ఇక్కడికి వచ్చిన ప్రసిడెంట్ అబూద్ గౌరవార్థం ప్రధాని విందు ఏర్పాటుచేశారు. రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్, ప్రసిడెంట్ అబూద్‌ను కలుసుకొని, కొంతసేపు చర్చలు జరిపారు అరబ్ ఆఫ్రికన్ దేశాల రాయబారులు అబూద్‌ను కలుసుకున్నారు.

## బర్మాప్రభుత్వంతో చర్చలకు నేడే గుణదేవియా ప్రయాణం

న్యూఢిల్లీ, మే 21

బర్మాలో వ్యాపారసంస్థల జాతీయకరణవల్ల ఏర్పడిన సమస్యలపై చర్చలు జరపడానికి విదేశాంగ కార్యదర్శి శ్రీ యస్. కె. గుణదేవియా శనివారంనాడు రంగూన్ వెడుతున్నారు

## కేంద్రమంత్రులతో దలైలామా సమావేశం

న్యూఢిల్లీ, మే 21

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఆర్థికమంత్రి టి టి కృష్ణమాచారి, విదేశాంగ శాఖస్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్‌లతో దలైలామా నేడు విడివిడిగా సమావేశమైనారు.

మధ్యాహ్నభోజనమునే దలైలామా ఈ విధంగా సమావేశం జరపాలనియన్నారు.

దలైలామాతో విదేశాంగశాఖకార్యదర్శి గుణదేవియా నేటి మధ్యాహ్నం సమావేశమయారు.

దలైలామా రేపు ప్రధానితో సమావేశమవుతారు.

## సింగరేణి కార్మికుల పారిశ్రామిక వివాదం

న్యూఢిల్లీ, మే 21

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ యజమానులు, సిబ్బంది మధ్య యేర్పడిన పారిశ్రామిక వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించిన పారిశ్రామిక త్రైపక్ష సంఘానికి నివేదించారు ఈ త్రైపక్ష సంఘానికి శ్రీ నియాదత్ అలీఖాన్ అధ్యక్షత వహిస్తారు. దీని కార్యాలయాన్ని హైదరాబాదు సోమాజిగూడాలో ఏర్పాటు చేసారు. కాలరీల యాజమాన్యం కార్మికులలో ఒకరైన శ్రీ బోయరామస్వామిని అర్హమైన గ్రేడ్‌లో లేబర్ ఇన్స్పెక్టరీగా నియమించక పోవడం న్యాయమైనదా కాదా అన్న అంశాన్ని ట్రిబ్యునల్ పరిశీలించి తీర్పు ఇస్తుంది.

## ఇద్దరు కన్నపు దొంగల పట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 21

సెంట్రల్ క్రైం స్టేషన్ నగరపోలీసు శాఖ సిబ్బంది ఇక్కడ ఇద్దరు పాతదొంగలను అరెస్టు చేశారు. తొమ్మిదివేల రూపాయల విలువగల ఆస్తికి సంబంధించిన 21చోరీ కేసులతో వారికి సంబంధం వుంది.

చార్మినార్, సైఫాబాద్ డివిజనులలో జరిగిన 11చోరీ, కన్నపు దొంగతనం కేసులతో మహమ్మద్ కాజా(25)కు సంబంధం వుందని ఆరోపించారు.

ముజఫర్ మొహియుద్దీన్ 10కన్నపు దొంగతనాలు, చోరీలు చేసినట్టు ఆరోపించబడింది.

ముద్దాయిలు ఇద్దరిని మూడవ నగర మేజిస్ట్రేటు కార్యాలయంలో హాజరు పెట్టారు. ఈ నెల 25 వ తేదీ వరకు వారిద్దరిని పోలీసు అధీనంలో వుంచాలని మెజిస్ట్రేటు ఆదేశించారు.

జాయింట్ స్పెక్టరు శ్రీ పి. ఆర్. చంద్రయ్య, సబ్ ఇన్స్పెక్టరు శ్రీ పి. రాములు సహాయంతో నేరముల శాఖ పోలీసు అసిస్టెంటు కమిషనరు శ్రీ ఆర్. వి. సుబ్బారావు పర్యవేక్షణ క్రింద ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్నారు.

## అడవిపాలెంలో బేసిక్ శిక్షణపాఠశాల

విద్యార్థి యూనియన్ తీర్మానం

పాలకొల్లు, మే 21

నర్సాపురం తాలూకా విద్యార్థి యూనియన్‌కు ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ సభకు శ్రీ అక్కిరాజు నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. సమావేశకర్త ఆచార్య యస్. కె. అతిథులకు స్వాగతం చెప్పారు.

పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి సెంకట్రాజుగు ప్రసంగిస్తూ పాఠశాలలకు సహాలంలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యాశాఖాధికారులకు సూచించారు.

సమావేశంలో అడవిపాలెంలో తిరిగి బేసిక్ విద్యాలయాన్ని నెలకొల్పాలని కళాశాలలలో మాతృభాషను బోధనా భాషగా చేయాలనీ తీర్మానించారు.

కారు ప్రమాదంలో గాయపడి, చండీగఢ్‌లో చికిత్సపొందుతున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శీఘ్రంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మరో తీర్మానం చేసారు.

విద్యార్థి యూనియన్‌కు ఈ క్రింది కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు:

శ్రీ ఎ ఆదినారాయణ(అధ్యక్షుడు), శ్రీ ఆలార్య యస్. కె. (కార్యదర్శి), శ్రీ ఎం వి సుబ్బారావు(కోశాధికారి) శ్రీయుతులు జి. నాగభూషణాచారి, వి. నరసింహారావు యస్. పాపారావు, ఆర్ వి కె బి. మల్లికార్జునరావు, యం వెంకటేశ్వరరావు (సభ్యులు)

శాసన సభ్యుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అధ్యక్షుడుగా ఒక సలహా మండలినికూడాఎన్నుకొన్నారు.

సలహా మండలికి ఈ క్రింది వారు కూడా యెన్నికయ్యారు:

శ్రీ అత్యంనరసింహమూర్తి, శ్రీకోడి శెట్టి సూర్యారావు(ఉపాధ్యక్షులు), శ్రీ ఈరంకి సూర్యనారాయణమూర్తి శ్రీ బొండాడ వెంకట్రాజు గుప్త (గౌరవ కార్యదర్శులు), శ్రీయుతులు బోళ్ళ వెంకటసుబ్బారావు, కృష్ణమాచార్య డాక్టర్ జంధ్యాల సూర్యనారాయణ మూర్తి(సభ్యులు)

## బౌల్స్ వాషింగ్‌టన్ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 21

చవాన్‌తో చర్చల సమయంలో తమ సభ్యత్వానికి సంబంధించి కొన్ని అంశాలలో ఉండటానికిగాను ఢిల్లీలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేటిరాత్రి ఇక్కడినుండి వాషింగ్‌టన్ ప్రయాణమై వెళుతున్నారు

# చైనాను ప్రతిఘటించడానికై ఎట్టి త్యాగాలకైనా సిద్ధం: రక్షణమంత్రి చవాన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, మే 21

భారతస్వాతంత్ర్యానికి సైనిక రాజకీయ ఆర్థికరంగాలు మూడింటిలోనూ విఘాతం కలిగించడానికి చైనా ప్రయత్నిస్తున్నదని భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ ప్రెస్ క్లబ్ వారు ఏర్పాటుచేసిన విందుసందర్భంలో ప్రసంగిస్తూ చెప్పారు. అయితే ఎంత త్యాగంచేసి అయినాసరే అన్ని రంగాలలోనూ ఈ ప్రమాదాన్ని యెదుర్కొడానికి భారతదేశం దృఢనిశ్చయంతో వుందని ఆయన ఉద్ఘాటించారు.

చైనా తిరిగి తనకు అనుకూలమైన సమయంలో తాను ఎంచుకొన్న స్థలంలో దురాక్రమణ ప్రారంభించవచ్చుననీ, చైనా పాకిస్తాన్‌ల సంబంధాల ఫలితంగా చైనా సైనిక ప్రమాదం మరింత అధికమయిందనీ చైనా పాకిస్తాన్ల సంబంధం భారతదేశానికి కీడు కలిగించేదే అమెరికాకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్టిది అని ఆయన వర్ణించారు. ఈచైనా పాకిస్తాన్ కపట నాటకంలో చైనాయే ఎక్కువ లాభం పొందుతున్నదనికూడా శ్రీ చవాన్ వివరించారు. ఆయనఇంకా యిలా అన్నారు:

"దురాక్రమణ జరపడంలోని చైనా లక్ష్యాలను సరిశీలించినప్పుడే చైనా దురాక్రమణ మూలంగా భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలు అవగతమవుతాయి. చైనా మూడుఉద్దేశాలతో ఈ దురాక్రమణను పూనుకొన్నది.

తన సైనిక బలాన్ని ప్రదర్శించడం ద్వారా ఆసియాలోకల్లా శక్తిసంతమైన దేశమని చైనా చూపదలచుకొన్నది.

ప్రజాస్వామ్య విధానాల ద్వారా భారతదేశం నిర్వహిస్తున్న ప్రణాళికలను, సాధిస్తున్న ఆర్థికాభివృద్ధినివిచ్ఛిన్నం చేయాలని యత్నించింది.

దురాక్రమణ తర్వాత సంఘటనలు సూచిస్తున్నట్లు, ప్రపంచంలోని కమ్యూనిస్టుదేశాలపై వాయకత్వాన్ని సాధించడానికి అవతారికగా మొదట ఆసియా దేశాలలో రాజకీయ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవాలని ఉద్దేశించింది.

కమ్యూనిస్టు ప్రపంచనాయకత్వాన్ని చేపట్టడానికి, రష్యాతో నిమిత్తం లేకుండా, తన సైనికశక్తి సామర్థ్యాలను రుజువు చేసుకోవే అవకాశంకోసం చైనా ఎదురుచూస్తున్నదని శ్రీ చవాన్ వివరించారు.

చైనా దురాక్రమణను త్రిప్పికొట్టడానికి అమెరికాచేసిన సహాయానికి, ముఖ్యంగా అధ్యక్షుడు కెన్నెడీకి ధన్యవాదాలు తెలియచేస్తూ, వారిని భారతదేశం యెప్పుడూ మరచిపోదని కూడా ఆయన అన్నారు.

"విదేశ దురాక్రమణలను యెదుర్కొడానికి భారతదేశం ప్రణాళికకు సహాయం కోరడానికి తాను అమెరికా వచ్చాననీ అయితే ఈ ప్రణాళికద్వారా సైనిక సన్నద్ధతను సమకూర్చు కొంటున్నట్లుగానీ, చైనా సైనికబలాన్ని హెచ్చుగా అంచనా వేసినట్లుగానీ భావించరాదని ఆయన అన్నారు.

"చైనా ప్రమాదంపై మా అంచనాలు ఆధారంగా, ఆ ప్రమాదాన్ని యెదుర్కొనడానికి అవసరమైన కనీస బలం దృష్ట్యామాత్రం మేము రక్షణ ప్రణాళికను రూపొందించుకొన్నాం అని శ్రీ చవాన్ స్పష్టంగా ప్రకటించారు.

### కనీస కార్యక్రమం

ఈ కనీస బలాన్ని సాధించడానికి కూడా, విదేశమారకద్రవ్యం, యంత్రసామగ్రులు, సాంకేతిక పరిజ్ఞానంకొరత మూలంగా 5 ఏళ్ళ నుండి ఏడేళ్ళవరకు పట్టే ప్రణాళికమాత్రమే రూపొందించుకొన్నాం.

చైనా త్రివిధప్రమాదాన్ని దృష్టిలో వుంచుకొనే భారత దేశం తన రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకొంటున్నది

చైనా మా సరిహద్దులకు, ఆర్థికాభివృద్ధికి విఘాతం కలిగించడమేకాకుండా రాజకీయ ప్రమాదాన్ని కూడాకలిగిస్తున్నది.

చివరికిది తమ ఆర్థికాభివృద్ధికి ఒక విఘాతాన్ని, విలువలను పాటిస్తున్న దేశాలకుకూడా ప్రమాదం కలిగిస్తుందని మేము భావిస్తున్నాము. అని ఆయన ప్రకటించారు.

చైనాతో సత్సంబంధాలను నెలకొల్పుకోవానికి భారతదేశం చేసిన కృషిని వివరించి, చైనాపై భారతదేశానికి వుండిన విశ్వాసాన్ని 1962 దురాక్రమణ భగ్నం చేసిందనీ, కొలంబోప్రతిపాదనలను భారతదేశం ఆమోదించగా చైనా నిరాకరించిందనీ, ఒకవేళ చైనాతో చర్చలు ప్రారంభించినప్పటికీ అవకాశం లభించినప్పుడు చైనా బలప్రయోగంతో తిరిగి దురాక్రమణకు పూనుకోదన్న నమ్మకంలేదనీ, చైనా 1962 నవంబర్ లోకన్న అధికబలాలను ఉత్తరసరిహద్దులలో కేంద్రీకరించివున్నదని తమకు సమాచారం అందినదనీ, వారి సాధనాలను పునరుద్ధరించుకొని కొత్తరోడ్లువిమానాశ్రయాలునిర్మించారనీ సైనిక సరఫరాల సౌకర్యాన్ని ఇతర సౌకర్యాలను ఏర్పరచు కొన్నారనీ, ఇవన్నీ, తమకు అనుకూలమైన సమయంలో, తనకు యిష్టమైన చోటు నుండి తిరిగి భారత భూభాగంపై దురాక్రమణ ప్రారంభించాలని చైనా చూస్తున్నదని. సూచిస్తున్నాయని శ్రీ చవాన్ అన్నారు.

"చైనా పాకిస్తాన్ నూతన సంబంధాలు చైనా సైనిక ప్రమాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. భారత పాకిస్తాన్‌లకు మధ్య శాశ్వతమైన విభేదాలున్నప్పటికీ ఈయిరుదేశాలలోనూ ఒకే సంస్కృతి. సంప్రదాయంలు ప్రజలు వున్నారు. వారందరూ ఒకే చరిత్రకు వారసులు ఇందులో ఏదేశంలో ఏమి తీవ్రమైన కష్టం సంభవించినప్పటికీ. అది మరో దేశంపై కూడా తీవ్ర ఫలితాలను కలుగుజేసి తీరుతుంది. 1962 అక్టోబరులో చైనా దాడి ప్రారంభించినప్పుడు పాకిస్తాన్ సానుభూతి సహాయాలను అందించడానికిబదులుగా, ఆ దేశ ప్రతినిధులు ప్రపంచంలోని వివిధ రాజధానులకు పని కట్టుకొని వెళ్ళి, భారతదేశమే చైనాపై దురాక్రమణ జరిపిందనే అశ్చర్యకరమైన కట్టుకథను ప్రచారంచేయడానికి పూనుకొన్నది. ఈ కపటనాటకంఆడి పాకిస్తాన్ బావుకున్నదేమీ లేకపోగా, చైనాయే లాభం పొందింది. తన సరిహద్దులపై అతిక్రమణలను, దురాక్రమణలను యెదుర్కొడానికి భారతదేశం తగినంత సైనిక సామర్థ్యాన్ని కలిగివుండాలి. కేవలం సంకుచితమైన సైనిక పన్నాహంతోనే కాకుండా, ఆర్థికాభివృద్ధిపట్ల కూడా అత్యంతశ్రద్ధ చూపడంద్వారా కూడా తగినంత రక్షణసామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అవసరం. మేము ఈపద్ధతినే అనుసరిస్తున్నట్లు హామీయివ్వదలచుకొన్నాను అని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

చైనా దాడిజరిపినప్పుడు కూడా ఆర్థికాభివృద్ధి కృషికి విఘ్నంకలిగించకూడదని భారతప్రభుత్వం నిర్ణయించిందనీ, లేకపోయినట్లయితే అది చైనాతన లక్ష్యాలను సాధించడానికి దోహదం కలగజేసేదనీ, చైనా దురాక్రమణ, భారతదేశంపై అనేక భారాలను మోపిందనీఆయన అన్నారు.

"మేంత్యాగాలు చేస్తున్నాము. ఇంకా ఎన్ని త్యాగాలకయినా సదా సిద్ధంగావున్నాం. చెప్పుకో దగినంత కొరతలేకుండా ప్రస్తుతపంచవర్ష ప్రణాళికను అమలుజరపడానికే నిర్ణయించాము మేము పూనుకొన్న ప్రత్యేక అభివృద్ధికృషికి తగినంతవిదేశీమారకం లభించగలదనే ఆశిస్తున్నా" అని శ్రీ చవాన్ ప్రకటించారు.


నేడే చూడండి:
రాజ్ మహల్‌లో
(మిలిటరీ) హైదరాబాద్
సమయాలు: 6-00 9-45

ఈ మధ్య కాలం పోరాటపటిమ చిత్రాన్ని చూడటానికి ఇదే చివరి అవకాశం. ఈ వీడియోలో ప్రదర్శనం ముగిసిన తర్వాత ఇంటర్వెల్‌లో ఇక చూపబడదు

4వ సంయుక్త వారం!




అశోక్ హైదరాబాద్
ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డ్). సికింద్రాబాదు.
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
— ఈస్ట్ ఇండియా రిలీజ్

8వ సంయుక్త వారం!

కాశ్మీర్ ప్రకృతిరంగస్థలం రంగుల మధ్య మనోహరప్రణయం.... కొత్త జంట షమ్మి — షర్మిలా అపూర్వ నటనా విలాసం...ఈ సంవత్సరపు అత్యంత వినోదాత్మక చలనచిత్రసృష్టి...
శక్తి ఫిల్మ్స్ వారి

కాశ్మీర్ కి కలీ
(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత,దర్శకుడు: శక్తిసామంత సంగీతం: ఓ. పి. నయ్యర్

నటీనటులు: షమ్మికపూర్, షర్మిలాటాగూర్, ప్రాణ్, నజీర్ హుస్సేన్, ధూమల్, అనుపకుమార్, మదన్‌పురి.

జమరుద్ ఎయిర్ కండిషన్డ్, హైద్రాబాద్
నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

4 వవారం సాదియా ఔరంగాబాద్

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రతి ఆట జనంతో క్రిక్కిరిసి పోతున్నది. ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రాలలో ఒకటి. ఏ నోట విన్నా పొగడ్తలే

మరేష్ ప్రొడక్షన్స్ వారి

రాముడు-భీముడు

(తెలుగులో మహత్తర సాంఘిక చిత్రం)

అతిప్రతిభావంతులైన నటీనట వర్గంతో:

ఎన్.టి. రామారావు, జమున, విజయలక్ష్మి, ఎస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం, రాజనాల



* * *

నిర్మాత: డి. రామానాయుడు
దర్శకుడు: చాణక్య
సంగీతం: పెండ్యాల

ఒకేసారి
సాగర్ హైదరాబాద్
అలంకార్ సికిందరాబాద్

అలంకార్‌లో ప్రతి రోజు ఆటల సమయాలలో అడ్వాన్స్ బుకింగు కలదు.

ప్రతి రోజు నాలుగు ఆటలు: ప॥11-00 మ॥2-30 సా॥6-00 రా॥ 9-30

మరియు
రాజరాజేశ్వరి వరంగల్
మోహన్ నిజామాబాదు
శ్రీశ్రీనివాసమహల్ ఖమ్మం
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.


## ఆకాశవాణి

ఆదివారం 24-5-1964

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అంగములో వార్తలు 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30అమరవాణి 7-45 జె. ఎమ్. డొమింగో: వయొలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం: 8-30 జె. ఎమ్ డొమింగో: వయొలిన్ 8-45 పిల్లలకు పాటలు 9-00 వాతావరణ సూచన. బచ్చోంకేలియే 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులోవార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగంసంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 విజయవాడ వలె 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15ప్రస్తుతాంశం 6-20 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్వీయకవిత (ఉర్దూ) 7-30 ఎన్. వి.వి. రూపకం (తెలుగు) 7-45 చిత్రసీమ 8-25 విరామ సంగీతం 8-30 లాల్ కిత్తి: తజ్జా 8-45 ప్రసంగం (ఉర్దూ) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 హైదరాబాద్ వి వలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

### హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322. 6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 మండి రా॥ 9-30వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 7-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 8-30 జి. నాగరాజు వేసినబాణాలు: వయొలిన్ పుచ్చా సుబ్బారావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 మదురమణి అయ్యర్ 2-20 హైదరాబాద్ ఎ వలె 4-45 ప్రసార సమాప్తి.

50.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 8-30 సంగీత నాటకముల నుండి పాటలు 8.55 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 సంగీతామృతం ఎమ్. ఎల్. వసంతకుమారి 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని 6-56 సూక్తిముక్తావళి పైబిలు పఠనం 7-00 తెలుగులోవార్తలు 7-15ప్రసార విశేషాలు 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి కిలె) 7-45 త్యాగరాజకృతి సమాన్నాయం రాధ, జయలక్ష్మి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంజలి 8-30 పాల పెళ్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 వి ఆర్. కృష్ణన్ 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి కిలె) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 గుజరాతీ దర్శనం 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి కిలె) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ వలె 7-45 ఫిల్మ్ సంగీతం 8-00 ఎస్. వి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-45 లలిత సంగీతం: ఎమ్. ఎస్. రామారావు 10-00 వి ఆర్. కృష్ణన్ 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

Printed by K. R. Pattabhirami, B.A. for the Proprietors at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. L.M.E. Editor: Gora Sastry.


34 వ సంయుక్తవారం




రోజు 3 ఆటలు 2-30, 6-15, 9-30